VISALAANDHRA VIJAVAWADA—Phone No. 376

రిజిష్టరు నెం. 6097. 4 పేజీలు ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ: శుక్రవార.; సెప్టెంబరు 4, 1953 ★ సంచిక 171

రష్యాకు పాశ్చాత్యరాజ్యాల లేఖలు

వాషింగ్టన్, సెప్టెంబరు 3

జర్మనీ ఆస్ట్రియాల సమస్యపై అగ్రరాజ్యాల చతుష్టయ చర్చలు జరపడానికి రష్యాను ఆహ్వానిస్తూ, ఫ్రాన్సు, అమెరికా, బ్రిటనులు తమతమ రాయబారులద్వారా సోవియట్ ప్రభుత్వానికి లేఖలు పంపించాయి. ఇటీవల ఇదేవిషయంపై సోవియట్ ప్రభుత్వం పంపిన లేఖను తిరస్కరిస్తూ ఈ లేఖల్లో కొన్ని ప్రతిపాదనలు చేశాయి.

ఈ లేఖలను రష్యా అంగీకరించవచ్చునని ఫ్రాన్సు ఆశిస్తోంది. కాని అమెరికా మాత్రం అనుమానంగానే వుందని రాజకీయజ్ఞులు అంటున్నారు.

'విజయం సాధించే వరకూ వియత్నాముకు శాంతిలేదు'

లండన్, సెప్టెంబరు 3

"వియత్నాంప్రజలు సాగిస్తున్న వీరోచితసమరంలో విజయంసాధించే వరకు శాంతిని సాధించలేము" అని వియత్నాం రిపబ్లిక్ అధ్యక్షుడు వార్షిక ఉత్సవసందర్భంలో హోచిమిన్ ప్రజలకు సందేశం పంపినట్లు రేడియో ప్రకటించింది. "వియత్నాం యుద్ధరంగం విశ్వాంతర ప్రజల ఆశ్చర్యాన్ని గుర్తెరచింది. వారు సామ్రాజ్యవాదుల దౌర్బల్యాన్ని ఇంకా స్పష్టంగా చూడగలుగుతున్నారు. అని డాక్టర్ హో, అన్నాడు.

1954 అక్టోబరుకు భాషాప్రయుక్తంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ

ఆంధ్ర బిల్లుపై స్టేట్స్‌కౌన్సిల్లో ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్యగారి డిమాండ్

కులవిభేదాల రెచ్చగొట్టే అంబేద్కర్ విచిత్రవాదనల ఖండన

["విశాలాంధ్ర" విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

"రాష్ట్రాలను ఏవిధంగా పునర్మించాలో పరిశీలించేందుకు మరో కమీషన్‌ను నియమించవలసిన అవసరం ఏమాత్రం లేదు. 1954 అక్టోబరు ఒకటవ తేదీకి మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, పంజాబీ రాష్ట్రాలను ఏర్పరచగలమని ప్రభుత్వం వెంటనే ప్రకటించి, భాషాప్రాతిపదికపై ఆ రాష్ట్రాల సరిహద్దుల సరిదిద్దడానికి ఒక సరిహద్దు కమీషన్‌ను నియమించాలి." అని ఈవేళ ఆంధ్రబిల్లుపై స్టేట్స్‌కౌన్సిల్‌లో మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సుందరయ్యగారు డిమాండ్ చేశారు.

ఈవేళ ఆంధ్ర బిల్లుపైజరిగిన చర్చ సందర్భంలో డాక్టర్ అంబేద్కర్ భాషారాష్ట్రాల సమస్యతో కులతత్వాలను ముడిపెట్టడం కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య ఈ విచిత్ర సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది.

దేశ వ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ ప్రసంగం పూర్తికాగానే డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ (నిమ్న జాతుల ఫెడరేషన్ బొంబాయి) ఆంధ్ర బిల్లుపై ప్రసంగిస్తూ యిలా అన్నారు: కాంగ్రెసు తన నియమావళిలో భాషారాష్ట్రాల సిద్ధాంతాన్ని 1921 లోనే పొందుపరచింది. అప్పటినుండి 1949 వరకూ ఈసిద్ధాంతాన్ని కాంగ్రెస్ వదులుకున్నట్లులేదు. 1949 భారత రాజ్యాంగాన్ని తయారు చేసేటప్పుడు భాషారాష్ట్రాల సమస్యపై ఒక తీర్మానం ప్రస్తావన కొచ్చింది. ఆ తరువాత తీర్మానం ప్రతిపాదనకు కాంగ్రెసు హైకమాండ్‌కు మధ్య ఒక ఒప్పందం జరిగింది. దాని ప్రకారం కాంగ్రెసు నాయకత్వం తీర్మాన పూర్తి స్వభావాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేమంటూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను మాత్రం పరిశీలించగలమని మాట యిచ్చింది. అయితే రాజ్యాంగ చట్టం తయారు చేసేటప్పుడు షెడ్యూల్లులో ఆంధ్రరాష్ట్రం పేరు చేర్చాలా లేదా అన్న నా ప్రశ్నకు కాంగ్రెసు నాయకత్వాన్నుండి జవాబే రాలేదు.

ప్రభుత్వ వూగిసలాట

20 సంవత్సరాలుగా భాషారాష్ట్రాల నూ త్రానికి కట్టుబడిన కాంగ్రెసు సరిగా సమయ మెచ్చేప్పటికి ఎందుకు వెనకాడిందో నాకు అర్థంకావడంలేదు. ఒక సిద్ధాంతం మంచిదా చెడ్డదా అన్న విషయంపై ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రావడానికి 20 సంవత్సరాలు చాలా ఎక్కువే అని చెప్పవచ్చు అది ఒప్పా తప్పో తేల్చిచెప్పి తదను గుణంగా ముందుకు సాగిపోవచ్చు. కాని 1949 నుండి ప్రభుత్వం ఈ సమస్యపై అటూయిటూ వూగిసలాటను ప్రారంభించింది.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకోసం ఒక ఆంధ్ర పెద్దమనిషి తన ప్రాణాన్ని బలి పెట్టేవరకూ ప్రభుత్వం ఈ విషయాన్ని మరల ఆలోచించడానికి సిద్ధం కానే లేదు. ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించాలనే ఉద్దేశ్యం నాకు లేదు. అయితే అంతకుముందే అంగీకరించబడిన ఒక సిద్ధాంతాన్ని అమలుజరిపించేందుకు మరొక దేశంలో యిలా ఒక వ్యక్తి చనిపోవలసి వచ్చివుంటే ఆ దేశంలోని ప్రభుత్వానికి ఏమి జరిగో నాకు స్పష్టంగా తెలుసు. ఆప్రభుత్వ ప్రాణం తీసివుండేవారు. కాని యిక్కడ అలాంటిదేమీ జరగలేదు.

రక్షణ లుకావాలట

భాషారాష్ట్రాల దేశ ఐక్యతకు భంగకరమని వాదించబడుతోంది. ఇప్పుడున్న 27 రాష్ట్రాల్లో 23 భాషారాష్ట్రాలే. నాలుగుమాత్రం బహుభాషా రాష్ట్రాలు: ఈ 23 రాష్ట్రాలు దేశ ఐక్యతను విచ్ఛిన్నపరచినాయని దేశ వ్యవహారాల మంత్రి భావిస్తున్నారా? దేశ ఐక్యతను, స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవలసిన మాట నిజమే కాని భాషారాష్ట్రాలే దేశ ఐక్యత విచ్ఛిన్నం చేస్తాయనడంలో ఏమాత్రం సత్యంలేదు.

ఆంధ్రలో కొన్ని పెద్దకులాలు మరి కొన్ని చిన్నకులాలు వున్నాయి. పెద్దకులాల వారిలో రెడ్డి, కమ్మ, కాపు కులాలున్నాయి. చిన్న కులాలలో వ్యవసాయ కూలీలుగాఉన్న దురదృష్టవంతులైన నిమ్నజాతులవారున్నారు. దాదాపు భూమిఅంతా రెడ్డి చేతుల్లోనే వుంది. పై కులాలవారి నియంతృత్వాన్నుండి దౌర్జన్యాలనుండి నిమ్నజాతుల వారిని కాపాడేందుకు దేశవ్యవహారాల మంత్రి బిల్లులో ఎలాంటి రక్షణలు పొందు పరచారు? బహు భాషా రాష్ట్రాల్లో మైనారిటీలకు రక్షణ ఇవ్వడానికి కనర్నర్లకు ప్రత్యేకాధికారాల నివ్వాలని నా సూచన.

సుందరయ్యగారి ప్రసంగం

డాక్టర్ అంబేద్కర్ ప్రసంగం పూర్తికాగానే కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సుందరయ్యగారు లేచి అంబేద్కర్ సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండించుతూ యిలా మాట్లాడారు:

డాక్టర్ అంబేద్కర్ ప్రసంగిస్తూ ఆంధ్రలోని సాంఘికవ్యవస్థ స్వరూపాన్ని వివరించారు. రెడ్డి, కమ్మ, కాపు కులాలవారు భూస్వాములనీ, నిమ్నజాతులవారు అణచబడేవారనీ ఆయన తెలియజేశారు. ఆంధ్రమంచి వచ్చినవారు ఆంధ్ర సాంఘిక వ్యవస్థ స్వరూపాన్ని గురించి అంబేద్కర్ కంటె ఎక్కువగా తెలుసు. ఆంధ్రలో పీడించబడేవారిలోనూ, అణచివెట్టబడిన వారిలోనూ కాపు, కమ్మ రెడ్డి కులాలకు చెందినవారుకూడా వున్నారు. పీడించేవారు, పీడించబడేవారు అన్ని కులాలవారిలోనూ ఉన్నారు. ఒక్క నిమ్నజాతులవారిలోనే అణచబడ్డవారున్నారన్న విషయాన్ని మా పార్టీ ఎప్పుడూ ఆమోదించలేదు. అన్ని కులాలలో వున్న పీడకులకు వ్యతిరేకంగా మేము పనిచేస్తున్నాం. కమ్యూనిజం ఒక కులాన్ని మరొక కులంపై రెచ్చగొట్టదు. పీడకులపై పీడితుల పోరాడాలనే సిద్ధాంతంపైనే మేము పనిచేశాం. అలా పోరాడాం కాబట్టే ఇక్కడవచ్చి మీలాంటి కులతత్వవాదులను ఖండించగలుగుతున్నాం.

అంబేద్కర్ దొంగనటన

డాక్టర్ అంబేద్కర్ నిమ్నజాతుల వారి రక్షకుడుగా యిక్కడ మాట్లాడుతున్నట్లు నటించడానికి ప్రయత్నించుతున్నాడు.

ఒకకులంపై మరొక కులాన్ని రెచ్చగొట్టే అంబేద్కర్ లాంటివారు ఐక్య భారతదేశం కోసం మాట్లాడుతున్నట్లు నటించడం ఆశ్చర్యకరంగా ఉంది. నిమ్నజాతి ప్రజలు ఒక్క ఆంధ్రలోనే గాక దేశమంతటా అనేక కష్టాలకు గురి అవుతూ బాధపడుతున్నమాట నిజమే అయితే వారి కష్టాలను పోగొట్టాలంటే ఒకకులాన్ని మరొకకులంపై రెచ్చగొట్టడం మార్గం కాదు.

1947 నుండి 1951 వరకు కేంద్ర మంత్రి వర్గంలో డాక్టరు అంబేద్కర్ కూడా సభ్యుడుగా ఉన్నారు. తాను సభ్యుడుగాఉన్న మంత్రి వర్గమే భూమికోసం పోరాడిన ప్రజలను తెలంగాణాలోనూ, ఆంధ్రలోనూ కాల్చివేసింది. అక్కడేకాదు; దేశమంతటా కాల్పులు జరిపించింది. ఈ కాల్పులలో అనేకమంది నిమ్నజాతులవారు కూడా మరణించారు.

కిరాయి మనిషిగా వ్యవహరించిన వ్యక్తి

అంబేద్కర్ ఆంధ్రలో ప్రత్యేకంగా ఒక గ్రామాన్ని ఉదహరించారు. అక్కడ ఒక రెడ్డికి 1400 ఎకరాలున్నాయనీ, తతిమ్మ వారందరికీ కలిపి 14 ఎకరాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ విధంగా నిమ్నజాతుల ప్రజలు భూమిలేక అవస్థలు పడుతున్నారని తన "బాధ"నుకలిబుచ్చారు. సరే ఆయన తన అనుచరులతో ఆ భూస్వామి భూమిని స్వాధీనం చేసుకొని భూమిలేని కూలీలకు పంచిపెడతానికి మాతోపాటు రాగలరా? అని ప్రశ్నించుతున్నా. కాని యిప్పుడేమో డాక్టరు అంబేద్కర్ ఆజాడు తాను కిరాయిగా పనిచేశా నంటాడు. ఇలాంటి వ్యక్తి మాటలకు ఎంతటి విలువ నివ్వాలో సభవారు పరిశీలించవాలనీ కోరుతున్నా. దీనర్థ మేమిటి? నాలుగు డబ్బులు చేతికిస్తే ప్రజలను, తన కులానికి చెందిన ప్రజలనే కాల్చి చంపడానికి ఈ పెద్దమనిషి సిద్ధపడతాడన్నమాట. ఇలాంటి మనిషే నేడు భాషావాదం ఋతత్వానికి మారుపేరని చెప్పడానికి సిద్ధపడ్డాడు.

భాషారాష్ట్రాలు ఏర్పడక తప్పదు. ఇప్పటికైనా డాక్టర్ అంబేద్కర్ తన మనస్సును మార్చుకోడానికి యింకా సమయం మించలేదని చెప్పకోరతా.

ఆంధ్రుల పోరాటం ఫలించింది

డాక్టర్ కట్జూ ప్రసంగాన్ని గురించి శ్రీ సుందరయ్యగారు ప్రస్తావించి యిలా అన్నారు:

డాక్టర్ కట్జూ తన ప్రసంగంలో "భాషారాష్ట్రా," అన్న పదాన్ని ఉపయోగించకుండా నూనివేయవచ్చు అయినా ఆంధ్రులకుతమ పరిపాలన,తమ విద్య తమ భాషలో జరగాలన్న కోర్కెకోసం సాగించిన పోరాటము ఫలించి రాష్ట్రము సిద్ధించింది. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెసు భాషారాష్ట్రాలను కోరుతూ తీర్మానాలు చేసింది. కొంతమంది చరిత్రకారులు చక్రాన్ని వెనక్కిత్రిప్పడానికి ప్రయత్నం చేయవచ్చు. అయితే అది వారి వూహామాత్రంగానే వుండిపోగలదు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సమస్య పరిశీలనకు ఉన్నతాధికారులతో ఒక కమిషన్ నియమించబడుతుందన్న డాక్టర్ కట్జూ వాగ్దానాన్ని గురించి సుందరయ్యగారు ప్రస్తావించి యిలా అన్నారు:

30 సంవత్సరాల పాటు భాషారాష్ట్రాలు కావాలని వాదించిన తన వాత-పట్టి శ్రీ రాములుగారు ఆత్మార్పణ చేసిన తరువాత-ఇంత పెద్దఎత్తున

(మిగతా 4 వ పేజీలో)

చెరకుధర నిర్ణయంపై ఢిల్లీసమావేశంలో చర్చలు

కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధుల, చెరకు ఉత్పత్తిదారుల, వ్యాపారస్తుల హాజరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

1953-54 కు పంచదార చెరకు కనీసధర నిర్ణయించే విషయాన్ని పరిశీలించడానికి నేడిక్కడ మద్రాసు, యు.పి., బీహార్, బొంబాయి, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు, చెరకు ఉత్పత్తి దారులు, పంచదార కర్మాగారాలు, వెల్లం పారిశ్రామికదారులు సమావేశ మయ్యారు. ఆహార మంత్రి రఫీ అహ్మద్ కిద్వాయి అధ్యక్షత వహించారు.

కిద్వాయి మాట్లాడుతూ, చెరకు ధర తగ్గింపువల్ల చక్కెర ధర తగ్గుతుందనే అభిప్రాయం తప్పని తేలిందన్నారు. గత సంవత్సరానుభవంపై ఈ ఏడు చెరకుధర నిర్ణయించడం సరికాదని, ఇతర ఆహార పంటల ధరలు దృష్టిలో పెట్టుకుని చెరకుధర నిర్ణయించాలని చెప్పారు.

చెరకు ధర పెంచడంవల్ల ఆహార పంటలు బదలిచేసి, చెరకునే ఎక్కువగా పండించడానికి కొందరు పూను కొవచ్చునని, అందుచేత తాను ధరల హెచ్చింపును అంగీకరించజాలనని కిద్వాయి స్పష్టంచేశారు. తన అభిప్రాయంలో గత సంవత్సరం చెరకుధర న్యాయమైనదే నన్నారు. చక్కెర ధర తగ్గించాలంటే, చెరకుధర తగ్గించడమో, లేక చక్కెర పరిశ్రమపై వేసున్న పన్నులను తగ్గించడమే చేయవలసి వుంటుందన్నారు.

చెరకుధర పెంచాల్సిన అవసరాన్ని అందరూ అంగీకరిస్తున్నారని, అయితే, చక్కెరధర చెరకుండా చెరకుధర పెంచడమెట్లా అనే విషయం ఆలోచించాలని కిద్వాయి అన్నారు.

బీహార్, యు. పి., ప్రభుత్వ ప్రతినిధులు తమ రాష్ట్రాలలో చెరకు పంట సాగుబడి ఈ సంవత్సరం తగ్గిపోయిందని చెప్పారు. వరదలవల్ల చెరకు పంటకు దెబ్బ కూడా తగిలిందన్నారు.

సభనుముగిస్తూ కిద్వాయి, ప్రభుత్వం చెరకు ధర నిర్ణయించేటప్పుడు ఈ సమావేశంలో వెలిబుచ్చబడిన అభిప్రాయాలన్నింటినీ పరిశీలిస్తుందని చెప్పారు.

కార్మికుల జీతాలు పెంచడానికి ఫ్రెంచి ప్రభుత్వ నిర్ణయం

పారిస్, సెప్టెంబరు 2

ఇటీవల ఫ్రాన్సులో ఉధృతంగా సాగిన సమ్మెల ఫలితంగా కొద్దిపాటి ఆదాయంగల కార్మికుల జీతాలను హెచ్చించడానికి ఫ్రెంచి మంత్రివర్గం నిర్ణయించింది. అదేగాక ప్రస్తుత ఆహార పదార్థాలు మున్నగు నిత్యావిదితావసర వస్తువుల ధరలను నూటికి 12 వంతులు తగ్గేటులచేయాలనికూడా నిశ్చయించింది.

ఆంధ్రలో తంతి తపాల ఏర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

ఆంధ్రరాష్ట్రంలో తంతి తపాల ఏర్పాట్లను చూడటానికిగాను ఒక ప్రత్యేక సర్కిల్ పోస్టు, టెలిగ్రాఫ్ డైరక్టర్ అధ్యక్షతన ఏర్పడుతుందనీ, డైరక్టర్ ప్రధాన కార్యాలయం కర్నూలులో నెలకొల్పబడుతుందని ఈవేళ ప్రజాసభలో శ్రీ పి రామస్వామి ప్రశ్నకు సమాధానంగా కమ్యూనికేషన్ల ఉపమంత్రి తెలియజేశారు.

కాశ్మీర్, యు.పి., బీహార్లలో బ్రహ్మాండమైన వరదలు

వేలాది ఎకరాల పంటచేలు మునుపు: లక్షలాది ప్రజలకు నిరాశ్రయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ఉత్తర ప్రదేశ్, బీహార్, కాశ్మీర్‌లలో బ్రహ్మాండమైన వరదలు వచ్చాయి. లక్షలాది ఎకరాల భూములు, వేలాది గ్రామాలు జలమయం అయ్యాయి. వివిధ ప్రాంతాలలో నిరాశ్రయులైన ప్రజలను పడవలపైన, బోట్లపైన సురక్షిత ప్రాంతాలకు జేరవేస్తున్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో యిటీవల కురిసిన అధికవర్షం ఫలితంగా పెద్ద వరదలు సంభవించాయి. ప్రభుత్వానికి అందిన సమాచారాన్నిబట్టి మొత్తం 8 వేల గ్రామాలు, 10 లక్షల ఎకరాల భూమి వరదప్రమాదానికి గురైనాయి. వరద బాధితులకు చేయవలసిన సహాయానికి దాదాపు ఒక కోటి 35 లక్షల రూపాయిలు ప్రభుత్వం వెచ్చించవలసి వుంటుందని అంచనా వేయబడుతోంది. అలహాబాద్, కాన్పూరు, ప్రతాపగర్, బాలియా, అజామ్‌గర్ మొదలయిన జిల్లాలు ఎక్కువ నష్టానికి గురైనాయి.

ప్రభుత్వం వరదబాధితుల తక్షణ సహాయార్థం మూడు లక్షల ముప్పైవేలు మంజూరు చేసింది. అజామ్‌గర్‌లో కలెక్టరాఫీసు, న్యాయస్థానాలు, విద్యాలయాలు వరదల వలన మూసివేయబడ్డాయి.

కాశ్మీరులో జీలం నదికి వరదలు

శ్రీనగర్, సెప్టెంబరు 2

జీలంనదిలో వచ్చిన వరదల ఫలితంగా కాశ్మీర్‌లోయలో అనేక ప్రాంతాలు జలమయ మయ్యాయి. రెండుచోట్ల ఏటిగట్లకు గండ్లు పడ్డాయి. ఒకటి 300 అడుగుల వెడల్పు; మరొకటి 200 అడుగుల వెడల్పు. ఏటిగట్టుకు ఎడమవైపున విస్తీర్ణం జలమయం అయినది. 7 వేల మంది నిరాశ్రయులయ్యారు. 6 గ్రామాల ప్రజలు వరదలో చిక్కుపడ్డారు. వారిని బోట్లుమీద, పడవల మీద సురక్షిత ప్రాంతాలకు చేరుస్తున్నారు.

జమ్మూ - శ్రీనగర్ రోడ్డుపై రాకపోకలు బంద్యాయి. రోడ్డుపైన నీరు ప్రవహిస్తోంది.

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్, రవాణామంత్రి మీర్ ఖాసింలు వరద ప్రాంతాలు పర్యటించుతూ, అవసరమైన చర్యలుతీసుకొంటున్నారు.

బీహారులో 234 గ్రామాలు జలమయం

పాట్నా, సెప్టెంబరు 2

బీహార్‌లో భగమతి, గండికి నదులలో వచ్చిన వరదల ఫలితంగా దర్భాంగా జిల్లాలో 234 గ్రామాలు మునిగిపోయాయి. 2 లక్షలమంది వరద బాధితులు నిరాశ్రయులుగా వున్నారు.

వరదప్రాంతంలో 33 వంతెనలు ఇప్పుడు కూలిపోయాయి. పెద్ద, చిన్న కట్టలకు మొత్తం 70 బోట్ల గండ్లు పడ్డాయి. 262 రోడ్లు మునిగి వాటిల్లింది. వరదల వల్ల నష్టం దాదాపు 3 కోట్ల 40 లక్షలుంటుందని అధికార వర్గాలవారు అంచనా వేస్తున్నారు.

'తటస్థంగా వున్నందుకు తగినశాస్తి!'

కొరియా రాజకీయసభలో ఇండియా స్థాన సమస్యపై డల్లెస్ ప్రలాపాలు

యుద్ధభూతాన్ని ఇండోచైనాపైకి ఉసికొల్పడానికి సన్నాహాలు

సెయింట్ లూయీ, సెప్టెంబరు 2

కొరియాలో ఇతర ఐక్యరాజ్యాలతో కలిసి యుద్ధం చేయనందుకు తగిన శాస్తిగా కొరియా రాజకీయ సభలో ఇండియాకు స్థానంలేకుండా చేశాం అని అమెరికా విదేశాంగ మంత్రి జాన్‌ఫాస్టర్ డల్లెస్ నేడిక్కడ వెల్లడించాడు.

డల్లెస్ ఇక్కడ అమెరికన్ లీజియన్ సమావేశంలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నాడు:

"కొరియా రాజకీయసభలో ఇండియా పాల్గొనడాన్ని అమెరికా ప్రతిఘటించింది. మేం అలా కావాలనే చేశాం, అలాచేయడానికి రెండు కారణాలున్నాయి. కొరియా యుద్ధ విరమణ సంధి ప్రకారం యుద్ధంలో పాల్గొన్న ఉభయ పక్షాలవారూ సమావేశం జరపాలి. ఇందులో ఏ పక్షానికీ కూడా ఇండియా చెందదు.

"అటు కమ్యూనిస్టు పక్షంతో చేరటం ఇండియాకు ఇష్టంలేదు. కొరియా దురాక్రమణను ప్రతిఘటించి పోరాడే శక్తులతో చేతులు కలపకుండా వుండడం మంచిదనుకొంది. అలావుండే హక్కు ఇండియాకు వున్నది.

"అయితే అన్ని హక్కులకుమల్లేనే దీనికి కూడా ఫలితాల ననుభవించుతప్పదు.

"కొరియా రిపబ్లిక్కుకు ఇండియాపైన ఏ మాత్రమూ విశ్వాసం లేకుండా పోయింది. నేను కిందటి నెలలో కొరియా వెళ్ళినప్పుడు ఈ అవిశ్వాసం ఎంత తీవ్రంగా ప్రభావంగా కొరియా వ్యవహారాలకు సంబంధించినది. కాని అది అక్కడ నుంచి అలా పెరిగి పెరిగి చైనా తన దురాక్రమణకు స్వస్తి చెప్పి ఇండోచైనాలో శాంతిని వాంఛిస్తుందా లేదా అనే సమస్య దగ్గరకు తేలుతుంది. ఇలాంటి పరిణామానికి అమెరికా స్వాగతం యిస్తుంది.

"ఇండోచైనా యిప్పుడు ఫ్రెంచివలసకాదు. అక్కడ సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధిస్తోంది. అటువంటిచోట ఫ్రెంచివారు చేస్తున్న అఖండత్యాగాలను అనంతకృషిని మనం సరిగా అర్థం చేసుకొనలేకపోతున్నాం.

"ఇండోచైనాలోని నేటి స్వాతంత్ర్య కార్యక్రమం అమెరికావారు ప్రోత్సహించే ధోరణిలోనే సాగుతోంది. అరదుకని అక్కడ జరుగుతున్న కృషి అంతా తీవ్రమైనదనీ, నిర్జాయకమైనదనీ నిరూపింపబడితే అమెరికా చేసే ఆర్థిక సహాయానికి ఫలితం దక్కుతుంది.

రాజకీయసభ విచ్ఛిత్తికి దీటాలు

"కొరియా రాజకీయ సభలో మేం కాలనిర్ణయం తీసుకుండా కూర్చుండిపోము. తమస్వార్థాలు పూరించుకొనేందుకై చర్చలను అడేపనిగా పొడిగించడం 'కమ్యూనిస్టుల సంప్రదాయం' సద్భావంతో చర్చలు సాగించటానికి మేం సర్వదా సంసిద్ధులమే. అయితే యీ సద్భావం ఉభయత్రా వుండాలని మేం కోరుతున్నాం.

"అందుకని కొరియా రాజకీయ సభలో ఎటూ తేలలని చర్చలు మూడు నెలల వరకూ సాగినట్లయితే అప్పుడు మేం పరిస్థితులను తెరజు వేసుకొనవలసి వుంటుంది.

"కమ్యూనిస్టులు తిరిగి కొరియా యుద్ధాన్ని ప్రారంభిస్తే అప్పుడు వారికి మంచూరియా శత్రువులు చొరరాని "రక్షణ దుర్గంగా" వుండబోదని యుద్ధ విరమణసంధి జరిగినవెంటనే 16 దేశాల వారూ స్పష్టంగా ప్రకటన చేశారు.

హెచ్చరిక!

"మీ చర్యలవల్ల మహాయుద్ధం ముంచుకొని వస్తుందని అని దురాక్రమణ దారులకు మంచి హెచ్చరిక చేయడం ఎప్పుడూ మంచిది.

"దక్షిణకొరియాతో అమెరికా చేసుకొన్న సంధి ఇలాంటి హెచ్చరికగా ఉపకరిస్తుంది. తిరిగి దక్షిణ కొరియాపైన ఎటువంటి సాయుధదండయాత్రా జరగదు అనే హామీ నిస్తుంది.

"అలాగే దురాక్రమణ నిరోధానికి అనువుగా మరొక చర్యకూడా తీసుకొన్నాం. కొరియాయుద్ధంలో అమెరికాతో సహా పాల్గొన్న 15 రాజ్యాల

[మిగతా 4 వ పేజీలో]

2 వ వారం విజయవంతంగా నడుస్తున్న

భరణి వారి

చండీరాణి

నటులు: భానుమతి, రామారావు, రంగారావు, శేషాంగి

నేటినుండి ప్రారంభం

రాజమండ్రి - శ్యామల

వైశ్యన్: భానుమతి

1953 సెప్టెంబరు 4 శుక్రవారం
విజయ సంవత్సర
శ్రావణ బహుళ
ఏకాదశి ఉ. 7-8
పునర్వసు వ. 2-12

విశాలాంధ్ర

4-9-53 శుక్రవారం

కుంటి సాకులు

కేంద్ర ప్రభుత్వం పంచదార చెరకుకు నిర్ణయించిన కనీస ధరను (మణుగు 1కి రు. 1-5-0) ఏ మాత్రమూ పెంచడానికి వీల్లేదని ఆహారశాఖా మంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్ పార్లమెంటులో తేలియజేశారు.

అయితే, ఇందుకాయన చెప్పిన కారణాలు మిల్లు యజమానుల్ని సమర్థించడానికి చెప్పిన కుంటి సాకులుగా మాత్రమే ఉన్నాయి.

ఒకవైపు కిద్వాయ్, మిల్లు యజమానుల్ని "ఎంత మాత్రమూ నమ్మడానికి వీల్లే"దన్నారు. రైతుల్ని వారి చేతుల్లో విడిచిపెట్టడానికి తన కిష్టంలేదన్నారు. చెరకును తూకం వేసుకోడంలో కూడా మిల్లు యజమానులనేక అన్యాయాలు చేస్తున్నారని అంగీకరించారు. కాని రైతులకు కాస్తరక్షణ కల్పించవలసి వచ్చేసరికి మొండి చెయ్యి చూపించారు! ప్రభుత్వం నిరుడు చెరకు ధరను తగ్గించి నప్పటికీ పంచదార ధర మాత్రం తగ్గలేదని ఒకవైపు అంగీకరిస్తూనే, రైతుల నోట్లో మన్ను కొట్టడానికి కిద్వాయ్ తయారయ్యాడు.

గోధుమలు, జొన్న మొదలైన యితరపంటలమీదా రైతుకు వచ్చే ఆదాయం కంటె చెరకు మీద యకరానికి రు. 70 ఎక్కువ ఆదాయం వస్తోందనీ, అందుచేత రైతుకు లాభమేగాని నష్టంలేదనీ ఆహారమంత్రి వాదిస్తున్నారు. కాని, చెరకు పండించే రైతులనేక రెట్లు ఎక్కువ ప్రయాసపడితేగాని ఉత్పత్తి ఖర్చులుగిట్టవని అందరికీ తెలుసు. చెరకు రైతుల వ్యవసాయ ఖర్చులుఎంతో పెరిగిపోయినసమయంలో కనీసధరను రు. 1-12-0 నుంచి రు. 1-5-0 కు తగ్గించడం వల్ల రైతాంగం నష్టపడుతోందని చెరకు ఉత్పత్తిదారులు ఎంతో ఆందోళన చేస్తూంటే, యకరానికి రు. 70 చొప్పున రైతుకు లాభం వస్తోందని చెప్పడం సహించరాని విషయం. పంచదార ధరను పెంచకుండానే రైతుకు మణుగు 1కి రు. 1-12-0 ధర యివ్వవచ్చునని ఆంధ్రరాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యెదుట నిరూపించిన విషయం కిద్వాయ్ గారికి తెలియదా? మిల్లుయజమానుల విపరీత లాభాలను అరికట్టడానికి ఎట్టి చర్య తీసుకోనకుండా ఈ విధమైన తప్పుడు లెక్కలతో రైతుల మీద దాడి చేయడం క్షంతవ్యంకాదు.

ఈ రు. 1-5-0 ధర కనీస ధరయేగాని గరిష్ఠ ధర కాదనీ, అందుచేత రైతులు మిల్లు యజమానులవద్ద ఇంతకన్న ఎక్కువ ధర కోరవచ్చుననీ ఆహారమంత్రి యింకొక వాదన తెచ్చారు. కాని కోటానుకోట్లు లాభం సంపాదించే మిల్లు యజమానులతో పోటీ చేయగల శక్తి సామర్థ్యాలు ఈనాటి రైతుకు ఉన్నాయా? రైతును మిల్లు యజమానుల దయా దాక్షిణ్యాలకు విడిచి పెట్టడానికే ఈ తన నివేదికలో స్పష్టంచేసి నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం యింతవరకు అట్టి చర్యలు తీసుకొనకపోగా, యేటా బడ్జెట్లలో వారికి అదనపు సౌకర్యాలు కల్పిస్తోంది. 1932 నుంచి "రక్షణ" పేరుతో మిల్లు యజమానులపై పన్నుల భారం తగ్గిస్తోంది. కిద్వాయ్ పార్లమెంటులో చేసిన ప్రసంగం కూడా దీన్నే రుజువు చేస్తుంది. ఈ విధానంవల్ల ఇటు రైతులకూ, అటు పంచదార కొనుక్కునే వారికీ కూడా నష్టం వాటిల్లుతోంది.

ఈ విధానాన్ని మార్చుకొనే టట్లు ప్రజలు, ప్రజా సంఘాలు ఆందోళన చేయవలసియుంది.

పంచదార చెరకు ధరల నిర్ణయం

వైరులను నష్టపరమని ప్రజాసభలో విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

పంచదార, పంచదార చెరకు ధరలపై నేడు ప్రజాసభలో సర్దార్ లాల్ సింగ్ (సోషలిస్ట్ డెమాక్రాట్-పంజాబ్) చర్చ ప్రారంభిస్తూ చెరకు ఉత్పత్తిదారులపట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

ఆయన ఇలా అన్నారు:

"ఉత్పత్తి వ్యయం ప్రాతిపదికపై ఉత్పత్తిదారులకు సరసమైన లాభం వచ్చేలా ప్రభుత్వం చెరకు ధరలను నిర్ణయించాలి. లేకా, సర్దుబాటు డిమాండు మాత్రానికి పడిపోతూంటే. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ప్రకారం చెరకు ఉత్పత్తి ఎక్కువయినపుడు ఉత్పత్తిదారుడు దెబ్బతింటున్నాడు కాగా ఉత్పత్తి తగ్గినపుడు రైతులకు మంచిధర వచ్చే అవకాశం వున్నపుడు ప్రభుత్వం కంట్రోలు ధర నిర్ణయిస్తోంది. ఈవిధానం ఎల్లపుడూ రైతులకే నష్టం కల్గిస్తున్నది."

నిదేశాలలో పోటీకోసం, పంచదార ధర తక్కువగా ఉండాలన్న వాదనను ప్రస్తావిస్తూ, అలా వుండాలంటే ప్రభుత్వం పారిశ్రామికులు ఆ నష్టాన్ని భరించాలిగాని, రైతులపై మాత్రమే దానిని రుద్దరాదన్నారు.

ఠాకూర్ జుగల్ కిషోర్ (ప్రజా సోషలిస్టు - బీహార్) చెరకు ధర నిర్ణయంపట్ల బీహార్ రైతులు చాలా అసంతృప్తి చెందివున్నారని చెప్పారు. బీహార్‌లో ఈ ఏడు వరదలు వచ్చినందున బీహార్ చెరకుకు ఎక్కువ ధర ఇవ్వాలని కోరారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, దేశీయ పెట్టుబడి వున్న పరిశ్రమలలో పంచదార పరిశ్రమకు ఇండియాలో రెండవ స్థానం వున్నదని, ఈ "తియ్యటి" పరిశ్రమ కథ చాల చేదుగా వుందని అన్నారు. చక్కెర పరిశ్రమదారులపై గట్టిచర్య తీసుకోవాలని కోరుతూ, ప్రభుత్వం విదేశాలనుండి పంచదారను దిగుమతి చేయడం మాత్రమే పరిశ్రమదారులపట్ల ప్రభుత్వం ఎంత బలహీనంగా వుందో తేలుతుందన్నారు.

డాక్టర్ రాఘవేంద్ర సింగ్ (కాంగ్రెసు-బీహార్) పంచదార ఉత్పత్తిదారులు రోడీ గుర్రాకుండా వుండటానికి ఆపరిశ్రమను జాతీయం చేయడం మంచిదన్నారు.

వెచ్చకు మంత్రి కిద్వాయ్ సమాధానం చెబుతూ, చెరకుకు ఎక్కువ ధరఇవ్వాలని వాదించేవారు, చెరకువల్ల వచ్చే ఆదాయం ఇతర వ్యవసాయిక పంటలఆదాయంకంటె ఎంతో హెచ్చుగా వుంటుందో గుర్తించడం లేదన్నారు. చెరకుతో పోలిస్తే గోధుమ, జొన్న పంటవల్ల ఎకరానికి 70 రూపాయలు తక్కువఆదాయం వస్తుందన్నారు.

చెరకుకే నేయాలని ఎవ్వరినైనా నిర్బంధంలేదని, గత సంవత్సరం చెరకు ధరలు తగ్గించబడినా, బీహార్‌లో చెరకు పంట హెచ్చిందని కిద్వాయి పేర్కొన్నారు.

(కిద్వాయి సమాధానంలో కొంత భాగం ఈవారం కే.ప్రచురించబడింది- సం॥)

కలకత్తా ట్రామ్వే కార్మికుల బోనస్

కలకత్తా, సెప్టెంబరు 2

ఏటేటా యిస్తున్న బోనసును యీ యేడు కూడా 'ఆయిధపూజ' పండుగకు ముందే యివ్వాలని డిమాండు చేస్తూ నేడు కలకత్తా నగర వీధుల్లో 2 వేల మంది ట్రామ్వే కార్మికులు పెద్ద ప్రదర్శన గావించారు.

యూనిఫారములలో నున్న కార్మికులు ప్రదర్శనానంతరం కంపెనీ కేంద్ర కార్యాలయానికి వెళ్ళి ఏజెంటుకు తమ కోర్కెలు తెలియజేశారు. ఇటీవల జరిగిన 'ట్రామ్వే రేట్ల హెచ్చింపు ప్రతిఘటన ఉద్యమం' ఫలితంగా, కంపెనికి విపరీత నష్టం వాటిల్లినందున బోనసు యివ్వడం సాధ్యం గాదని ఏజెంటు అన్నాడు. జూలైలో జరిగిన సమ్మె కాలానికి జీతాల సమస్య కార్మికులు పెట్టుకుంటే ట్రిబ్యూనల్‌కు నివేదిస్తానన్నాడు.

తరువాత కార్మికులు కజ్జన్ పార్కులో బహిరంగ సభ జరిపి కోర్కెల సాధనకు ఐక్యంగా పోరాడాలని నిశ్చయించారు.

ఉరుములు-మెరుములు

"ఆంధ్ర రాజకీయాల్లో పరిణామాలు ఏవిధంగా జరుగుతుందని గట్టిగా అనుకోటానికి వీలు లేదు. రేపేం జరుగుతుందో తెలియదు."

(సెప్టెంబరు 1: తిరుపతిలో సంజీవరెడ్డిగారి ఉపన్యాసం)

ఈరోజు ఏమనుకుంటున్నామో రేపు ఏమనుకుని అరబోతామో తమకే తెలియదాయె! మరి తమ బోంట్లకు మధ్యే నెక్కించిన పుణ్యం ఆంధ్ర రాజకీయాలకు తగలపోతుందా!

♦ ♦ ♦

"నేను ముఖ్యమంత్రినైతే కోస్తా ప్రజల శ్రేయస్సుకు పాటు పాటిల్లుతుందని కొందరి ఆందోళన".

(అదే ఉపన్యాసంలో శ్రీసంజీవరెడ్డి)

ఒక్కకోస్తా ప్రజలకేగాదు ఆంధ్ర దేశానికి అంతటికి పాటికరమనే అందరి ఆందోళన! అధికారానికిఎగబాకటానికే రాయలసీమ కోస్తా ప్రజలమధ్య తగాయిగాలు రెచ్చగొడుతున్నారు గాని రాయలసీమకు త్రాగు తలకెక్కటానికి కాదని ఎవరికి తెలియదంటారు?

♦ ♦ ♦

"నేను యిప్పుడు ఎటూ పాలుపోని స్థితిలో వున్నాను."

(సంజీవరెడ్డిగారే)

అంటేగా మరి! శ్రీ శంకరరెడ్డిగారు కొందరు మహాయ సభ్యులు ప్రకాశంగారినే ముఖ్యమంత్రిని చేయాలని పెద్దగా అరుస్తూన్నకొలది తమకు కాళ్ళు చల్లబడటం సహజమే. "లాటిక్కి, కేంద్ర ప్రభుత్వం యింతవరకు అట్టి చర్యలు తీసుకొనక పోగా, యేటా బడ్జెట్లలో వారికి అదనపు సౌకర్యాలు కల్పిస్తోంది 1932 నుంచి "రక్షణ" పేరుతో మిల్లు యజమానులపై పన్నుల భారం తగ్గిస్తోంది. కిద్వాయ్ పార్లమెంటులో చేసిన ప్రసంగం కూడా దీన్నే రుజువు చేస్తుంది. ఈ విధానంవల్ల ఇటు రైతులకూ, అటు పంచదార కొనుక్కునే వారికీ కూడా నష్టం వాటిల్లుతోంది.

ఈ విధానాన్ని మార్చుకొనే టట్లు ప్రజలు, ప్రజా సంఘాలు ఆందోళన చేయవలసియుంది.

"ఆంధ్ర రాజకీయాల్లో పరిణామాలు ఏవిధంగా జరుగుతుందని గట్టిగా అనుకోటానికి వీలు లేదు. రేపేం జరుగుతుందో తెలియదు."

(సెప్టెంబరు 1: తిరుపతిలో సంజీవరెడ్డిగారి ఉపన్యాసం)

ఈరోజు ఏమనుకుంటున్నామో రేపు ఏమనుకుని అరబోతామో తమకే తెలియదాయె! మరి తమ బోంట్లకు మధ్యే నెక్కించిన పుణ్యం ఆంధ్ర రాజకీయాలకు తగలపోతుందా!

♦ ♦ ♦

"ప్రకాశంగారు ముఖ్యమంత్రిత్వం స్వీకరించే తహతహతో కాంగ్రెసులో చేరటానికి వ్యక్తిగత సంసిద్ధతను ప్రకటించారు."

(సెప్టెంబరు 1: మద్రాసువార్త)

ముసలితనంలో మాంజాణ్ణళ్ళుసానా ముఖ్యమంత్రి అవుదామనే ఆదా రాజధాని నిర్ణయంలో జాతీయశ్రేయస్సునే బలిపెట్టింది! అటువంటి మహానుభావులకు పార్టీని కాలదన్నడం ఒక లెక్కా!

♦ ♦ ♦

"వ్యవధావులమరుకొనేవాళ్ళయితే నకిలీ వుద్యమం అని, శుద్ధ తెలివితక్కువ వుద్యమమని, అనుకుంటున్నారు. మనమంతా అలవాటు పడిన జీవితపథానికి అది వ్యతిరేకమని వారిభావం. కొద్ది మంది దాతలనుండి కొన్ని విశాలాంధ్రం పొందటం సాధ్యం అయితే కావచ్చుగాని, భూ సమస్య వంటి బ్రహ్మాండమైన సమస్యను ఈ 'ముష్టి' వుద్యమంతో పరిష్కరించటం అసాధ్యమని వారభిప్రాయపడుతున్నారు. మేము ఎవరైతే మమ్మల్ని బాగా అర్థం చేసుకుంటారని ఆశించామో వారిలో ఎక్కువమంది సాధారణంగా ఈ అభిప్రాయంలో ఉన్నారని నేను అనుకుంటున్నందుకు క్షమించదగోరుతాను."

(ఆగస్టు 31: మద్రాసు కార్పొరేషన్ సన్మాన సందర్భంలో భూదాన ఉద్యమాన్ని గూర్చి శ్రీ జయప్రకాశ్ నారాయణ)

నిజం చెప్పినందుకు అభినందనలు!

♦ ♦ ♦

"విశాలాంధ్ర" భారత భూఖండంలో అంతర్భాగంగా ఉండాలని మేము వాంఛిస్తాం. కమ్యూనిస్టులు అలాగానే భారత యూనియన్‌తో సంబంధంలేని సర్వస్వతంత్ర విశాలాంధ్ర కావాలంటున్నారు."

(సెప్టెంబరు 1: హైద్రాబాదులో (పి.టి.ఐ. విలేఖరితో అయ్యదేవర కాళేశ్వరరావుగారు)

ఏళ్లు వస్తే మాత్రం బుద్ధి ఎక్కడ నుంచి వస్తుంది!

ఊళ్లు మారుతే నక్కలు వ్యాళ్లిమ్మలు నినుమిడిని బాగుకుపోయిం కాళ్ళుమలు లేచిపడుచున్నవి?

కాళ్ళ్యా నిజమ్మ పలుకెల్లునె మేమా? కలిపడానికి వెళ్ళిన అలుసు మమ్మన్ని పొక్కింతయు లేదు..." పద్యం గుర్తుకు రావటమే తరువాయి!

♦ ♦ ♦

"ప్రకాశంగారు ముఖ్యమంత్రిత్వాన్ని స్వీకరించే తహతహతో కాంగ్రెసులో చేరటానికి వ్యక్తిగత సంసిద్ధతను ప్రకటించారు."

(సెప్టెంబరు 1: మద్రాసువార్త)

ముసలితనంలో మాంజాణ్ణళ్ళుసానా ముఖ్యమంత్రి అవుదామనే ఆదా రాజధాని నిర్ణయంలో జాతీయశ్రేయస్సునే బలిపెట్టింది! అటువంటి మహానుభావులకు పార్టీని కాలదన్నడం ఒక లెక్కా!

♦ ♦ ♦

"వ్యవధావులమరుకొనేవాళ్ళయితే నకిలీ వుద్యమం అని, శుద్ధ తెలివితక్కువ వుద్యమమని, అనుకుంటున్నారు. మనమంతా అలవాటు పడిన జీవితపథానికి అది వ్యతిరేకమని వారిభావం. కొద్ది మంది దాతలనుండి కొన్ని విశాలాంధ్రం పొందటం సాధ్యం అయితే కావచ్చుగాని, భూ సమస్య వంటి బ్రహ్మాండమైన సమస్యను ఈ 'ముష్టి' వుద్యమంతో పరిష్కరించటం అసాధ్యమని వారభిప్రాయపడుతున్నారు. మేము ఎవరైతే మమ్మల్ని బాగా అర్థం చేసుకుంటారని ఆశించామో వారిలో ఎక్కువమంది సాధారణంగా ఈ అభిప్రాయంలో ఉన్నారని నేను అనుకుంటున్నందుకు క్షమించదగోరుతాను."

(ఆగస్టు 31: మద్రాసు కార్పొరేషన్ సన్మాన సందర్భంలో భూదాన ఉద్యమాన్ని గూర్చి శ్రీ జయప్రకాశ్ నారాయణ)

నిజం చెప్పినందుకు అభినందనలు!

♦ ♦ ♦

"విశాలాంధ్ర" భారత భూఖండంలో అంతర్భాగంగా ఉండాలని మేము వాంఛిస్తాం. కమ్యూనిస్టులు అలాగానే భారత యూనియన్‌తో సంబంధంలేని సర్వస్వతంత్ర విశాలాంధ్ర కావాలంటున్నారు."

(సెప్టెంబరు 1: హైద్రాబాదులో (పి.టి.ఐ. విలేఖరితో అయ్యదేవర కాళేశ్వరరావుగారు)

ఏళ్లు వస్తే మాత్రం బుద్ధి ఎక్కడ నుంచి వస్తుంది!

ఊళ్లు మారుతే నక్కలు వ్యాళ్లిమ్మలు నినుమిడిని బాగుకుపోయిం కాళ్ళుమలు లేచిపడుచున్నవి?

కాళ్ళ్యా నిజమ్మ పలుకెల్లునె మేమా? కలిపడానికి వెళ్ళిన అలుసు మమ్మన్ని

అమెరికన్ కోటీశ్వరుల లాభాలపేటలో బర్నపూర్ కార్మికులబలి: కార్మిక నాయకుల విద్రోహ చర్యలు

["విశాలాంధ్ర" విలేఖరి]

కలకత్తా, ఆగస్టు 30

బర్నపూర్ ఇనుము, ఉక్కు కర్మాగారంలో అమెరికన్ కోటీశ్వరులు విపరీత లాభాల సంపాదనకై 15000 మంది కార్మికుల్ని లాకౌట్ చేశారు. భారతప్రభుత్వం మేనేజ్‌మెంటుకు రక్షణయిస్తూంది. బూటకపు కార్మికనాయకులు యజమానుల ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారు.

బర్నపూరు ఇనుము ఉక్కు కర్మాగారపు గేటుకు లిఖిత పూర్వకమైన ఒక నోటీసును మేము చూచాం. దాని మీద యీ క్రిందివిధంగా వ్రాయబడి ఉంది.

"హద్దుదాటి వచ్చే వారు కాల్చి చంపబడతారు."

నాల్గవ రాజపుత్ర సైనిక దళం రాత్రిబసకన్న ఆ గేటుముందు కాపలా కాస్తున్నారు. బెంగాల్ సాయుధపోలీసులు, రాజపుత్ర సైనికులు పట్నంలో ముఖ్యమైన స్థలాలన్నిటా తుపాకులతో గస్తీ తిరుగుతున్నారు. మిలిటరీ కాన్సు, పోలీసు ట్రక్కులు ఎడతెగకుండా వీధుల్లో పరుగెడుతున్నాయి.

బర్నపూర్ ఇనుము, ఉక్కు కర్మాగారం ఉన్న ప్రదేశం "రక్షణ ప్రాంతం"గా ప్రకటింపబడింది.

ఈ కర్మాగారం మేనేజ్‌మెంటు లాకౌట్ ప్రకటించిన రెండవరోజున (ఆగస్టు 27న) మేమెక్కడికి వెళ్ళినప్పుడు మాకండ్లకు కనిపించిన దృశ్యం ఇది.

అమెరికన్ బుజం రు. 12½ కోట్లు

బర్నపూర్ భారతదేశంలో అత్యంత కీలకమైన పారిశ్రామిక కేంద్రానికి జీవనాడి వంటిది. రెండు లక్షలమంది కార్మికులు ఈ ప్రాంతంలో కేంద్రీకరింపబడి వున్నారు. దామోదర్ లోయ ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కర్మాగారాలిక్కడ ఉన్నాయి. బర్నపూర్ ఇనుము, ఉక్కు కర్మాగారానికి అమెరికన్ కోటీశ్వరుల కంట్రోల్‌లో వున్న ప్రపంచ బ్యాంకు రు. 12½ కోట్లు అప్పు యిచ్చింది. గానిమీద వడ్డీ 100కి 4-3/4, ఈ సొమ్మంతా అమెరికన్ యంత్రాలమీదనే ఖర్చు చేయాలి. మరో దేశంనుంచి తెప్పించుకోకూడదు. ఈవిధంగా బర్నపూర్ ఈ రోజున అమెరికన్ కోటీశ్వరుల లాభాలపేటకు రంగస్థలంగా ఉంది.

15 వేల కార్మికులకుఉద్వాసన

ఈ కర్మాగారంలో దాదాపు 15,000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఎనిమిది నెలల క్రిందట మేనేజ్‌మెంటు అకారణంగా కార్మికులజీతాలను 100కి 50 చొప్పున తగ్గించివేసింది. దానిలో కార్మికులు మందకొడిగా పనిచేయడం ప్రారంభించారు. ఉత్పత్తి క్రమంగా పడిపోతూంది. ఎలాగైనా కార్మికుల్ని లొంగదీయాలనే పట్టుదలతో మేనేజ్‌మెంటు మొన్న 25వ తేదీని ఫ్యాక్టరీని మూసివేసి లాకౌట్ ప్రకటించింది. ఈ విధంగా 15,000 మంది కార్మికుల ఉద్యోగాలకు ఉద్వాసన చెప్పింది. సూపర్వైజర్లుగా ప్రతినెల 26వ తేదీన కార్మికులకు జీతాలిస్తారు. ఆరోజుకు సరిగ్గా ఒకరోజు ముందు ఈ చర్యకు దిగారు.

27వ తేదీ సాయంత్రం కార్యావరణ సమితి ఆధ్వర్యాన జరిగిన ఒక సభకు మేము హాజరయాం. సుమారు 20,000 మంది ఆ సభకు వచ్చారు. కార్మికుల హక్కులు గుర్తింపబడే వరకు పనిలోకి వెళ్ళరాదని అనేకమంది ఉపన్యాసకులు కార్మికుల్ని హెచ్చరించారు. కార్మికులు ఉత్సాహంగా కరతాళధ్వనులు చేశారు.

ఈ సభ "రక్షణ ప్రాంతానికి" బయట ఏర్పాటు చేయబడింది.

బూటకపు కార్మిక నాయకులు

ఈమధ్య మేనేజ్‌మెంటుకు అనుకూలంగా ప్రవర్తిస్తూన్న జాన్ అనువానిని యూనియన్ కార్యదర్శి పదవి నుంచి తొలగిస్తూ కార్మికులు తీర్మానం చేశారు. ఇప్పుడతడు పోటీ కార్మికుల్ని సప్లయి చేయడం ద్వారా మేనేజ్‌మెంటుకు తోడ్పడుతున్నాడు.

మేనేజ్‌మెంటు గోపేశ్వర్ అనుకున్న వ్యక్తిని కార్మిక సంఘానికి కార్యదర్శిగా చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. విశాఖపట్నంలోనూ మేనేజ్‌మెంటు మేము గోపేశ్వరుణ్ణి కలుసుకోవడానికి వెళ్ళిన అలుసు మమ్మల్ని అధికారుల నివసించే భవనాల మధ్యనున్న జాన్ యింట్లోకి తీసుకెళ్లాడు. మాతో యిలా అన్నాడు:

"మేము ఫ్యాక్టరీలోను, ఫ్యాక్టరీ బయట పనిచేయడానికి మనుష్యుల్ని సప్లయి చేస్తున్నాం. వారు కీలక స్థానాలలో పనిచేయవలసినవారు. ఆ తర్వాత ఇతర శాఖల్లో పనిచేయవలసిన వారిని కూడా సప్లయి చేస్తాం."

ఈ విధంగా, 'కార్మిక నాయకుని' వేషంతో తిరుగుతూన్న వ్యక్తి యజమానుల తరఫున ఎంత "పిపిక"గా పని చేస్తున్నాడో మా కర్థమయింది. అతడు మాతో యిలా చెప్పాడు:

"కార్మికులు మందకొడిగా పనిచేయడం చాల తప్పు. వారిపై తుపాకులు కాల్చడం దురదృష్టకరమైన విషయం. అయితే, దానికి బాధ్యత అంతా కార్మికులది."

నరువాడు మేమొక ఉన్నతాధికారిని కలుసుకోవడానికి వెళ్లాం. కార్మికుల్ని తనివితీరా తిట్టడం పూర్తి అయాక, రాజీకి తాము చాలా ప్రయత్నించామనీ, కార్మికులు మొండికేశారనీ చెప్పాడు. లాకౌట్‌కి బాధ్యత కార్మికులదే గాని మేనేజ్‌మెంటుది కాదన్నాడు. అనేక నెలల నుంచి మందకొడిగా పనిచేస్తున్న కార్మికులే నేటి పరిస్థితుల్ని తెచ్చిపెట్టారని అతడు నిందించాడు. కర్మాగారంలో పనిచేసే 14,742 కార్మికులలో అధిక సంఖ్యాకులు యూనియన్ నాయకులమీద అవిశ్వాసం ప్రకటించారన్న నిమయం యథార్థం కాదని మాతో వాదించనారంభించాడు.

అతడింకా యిలా అన్నాడు:

"కీలక స్థానాలలో పనిచేసే 700 మందిని జాన్ సప్లయి చేస్తున్నాడు. అతన్ని మేమెరుగుదుం. జాన్ ఎంతో సహాయం చేస్తున్నాడు. అతని నిజాయితీ మీద మేము ఆధారపడుతున్నాం."

తర్వాత మేము కార్యావరణసమితి నాయకుల్ని కలుసుకున్నాం. వారు మాతో యిలాచెప్పారు: "జాన్‌వద్ద 500 మంది కిరాయి మనుష్యులున్నారు. కీలక స్థానాల్లో పనిచేయడానికి కార్యావరణ సమితి ఏర్పాడ్డో తన అంగీకారం తెల్పింది. అయితే మేనేజ్‌మెంటు జాన్ సంతకంఉన్న కార్డులులేనిదే ఎవరినీ తీసుకోబాలదని చెప్పారు. అసుపత్రిలో చాలా కాలంనుంచి చికిత్స పొందుతూన్న రోగుల్ని డిశ్చార్జిచేశారు. చీఫ్ మెడికల్ ఆఫీసరును ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేశారు. ఈలోగా ఫ్యాక్టరీలోఉన్న సరుకు ఒక్కొక్కటీ దోంగలింపబడుతోంది. జాన్ సంతకం గల కార్డుతో ఒకవ్యక్తి యిలా దొంగతనం చేసినందుకు ఈ మధ్యనే అరెస్టు చేయబడ్డాడు.

ఈ విధంగా కార్మిక నాయకుల నేతృత్వంతో మేనేజ్‌మెంటు తరఫున పని చేసే వ్యక్తుల్ని కార్మికులు అసహ్యించుకొంటున్నారు. యూనియన్‌లో వారికెట్టి స్థానం లేకుండా చేయడానికి నాయదృఢ సంకల్పులై ఉన్నారు.

ప్రధాని నెహ్రూకు కార్మికుల టెలిగ్రామ్

బర్నపూర్‌ను పార్లమెంటు సభ్యులను పంపవలసిందిగా

బర్నపూర్, సెప్టెంబరు 1

బర్నపూర్‌లో యాభైవేల పన్నీరు లను తొలగించుటకు పార్లమెంటు సభ్యుల రాయబార వర్గాన్ని పంపవలసిందిగా కోరుతూ నెహ్రూగారు కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ సి. ఆర్. వ్యాస్ నేడు టెలిగ్రామ్ పంపారు.

శరణార్థులపై పోలీసుల లాఠీచార్జి

దక్షిణ కలకత్తా ప్రాంతంలో

కలకత్తా, సెప్టెంబరు 1

దక్షిణ కలకత్తాలోని సరస్సు ప్రాంతంలో నేడు పోలీసుల కరణాలపై లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగం జేశారు. కాందిశీకుల తలదాచుకుంటున్న షెడ్డులను పడగొట్టటానికి అత్యంతరం చెప్పి, ఆటంకపరిచిన సందర్భంలో ఈ అత్యాచారం జరిగింది.

ఈపాకలను యుద్ధకాలంలో ప్రభుత్వం సైనికులకోసం నిర్మించిందట. ఇప్పుడు వీటిని తీసివేయాలని నిర్ణయించింది.

మధ్యభారత్ మంత్రి వర్గంపై అవిశ్వాసం

అసెంబ్లీలో తీర్మాన ప్రతిపాదన

ఇందోర్, సెప్టెంబరు 2

మధ్యభారత్ మంత్రి వర్గంపై శ్రీ నిరంజన వర్మ (హిందూ మహాసభ) ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మాన చర్చకు స్పీకర్ నేడు అంగీకరించారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రభుత్వం తన అధికారాలను ప్రతిపక్షాన్ని అణచివేయడానికి దుర్వినియోగం చేస్తూందని శ్రీ వర్మ ఆరోపించారు. అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు 99 మంది శాసన సభ్యులలోను 21 మంది అనుకూలురని తెలియచేశారు.

కలకత్తా 'టైమ్సు' ప్రచురణల ఆపుదల

ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబరు 2

ఉద్యోగులకు కనీసం నోటీసయినా యివ్వకుండా 'టైమ్సు', 'సత్యయుగ్' 'నవభారత్ టైమ్సు', పత్రికల ప్రచురణలను నిలిపివేసినందుకు ఆగ్రహం ప్రకటిస్తూ నేడు భారత పత్రికా రచయితల కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

సమావేశం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ పత్రికల పునఃప్రచురణకు పూనుకునేలా చేయాలనీ, తీసివేసిన ఉద్యోగులకు తగిన నష్టపరిహారం యిప్పించాలనీ కోరింది.

గని కార్మికులపై పోలీసు కాల్పులు

కలకత్తాలో ఒకరి మరణం

కలకత్తా, సెప్టెంబరు 2

అసన్సోల్‌కు 7 మైళ్ళలో వున్న బుక్‌సిములియా గని కార్మికులపై పోలీసు కాల్పుల ఫలితంగా ఒక కార్మికుడు మరణించాడు. మరొకరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

గత సోమవారం నుండి తమ కోర్కెలకోసం సమ్మె చేస్తున్న గని కార్మికులు నేడు తిరుగుబాటు జరిపారు. పోలీసులు అటకాయించి, వైగా కాల్పులు కూడా జరిపారు.

లక్నోలో 10 వేల విద్యార్థుల ప్రదర్శన

విద్యాలయాలన్నీ బంద్

లక్నో, సెప్టెంబరు 2

లక్నో యూనివర్సిటీని మూసివేసినందుకు నిరసనగా నేడు పట్టణంలో 10 వేలమంది విద్యార్థులు అరమైలు పొడవున పెద్ద వూరేగింపు జరిపారు.

విద్యార్థి కార్యావరణ సమితి పిలుపు మేరకు సమ్మెచేశారు. కాలేజీలు, హైస్కూళ్లు బందయ్యాయి. పత్రికలు కూడా జయప్రదంగా జరిగింది.

ఉక్కుహెల్మెట్లు ధరించిన పోలీసులు వూరేగింపు వెంట నడిచారు. కౌన్సిల్ భవనముందు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

ఊరేగింపు అనంతరం అమీనుద్దులా పార్కులో జరిగిన బహిరంగ సభకు 25 వేల మంది విద్యార్థులు, ప్రజలు హాజరైనారు. యూనివర్సిటీ అధికారుల, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పలువురు ప్రసంగించారు. నిరసన తీర్మానం చేస్తున్న విద్యార్థులకు సభలో అభినందనలు తెలియచేశారు.

ముగ్గురు నిరాహారదీక్షకులు పరిస్థితి ఆందోళనకరంగా వున్నదనీ, వారిని పోలీసులు బలవంతంగా ఆసుపత్రిలో చేర్చారు.

వైస్ ఛాన్సలర్ శ్రీ జుగల్‌కిషోర్ ఒక ప్రకటన చేస్తూ శిక్షణారాహిత్యాన్ని తాను సహించనన్నారు. ప్రశాంత పరిస్థితులు ఏర్పడి, విద్యార్థులు తమ ధోరణిని మార్చుకొన్నప్పుడే నిశ్వవిద్యాలయాన్ని తిరిగి తెరుస్తానని అన్నారు.

కర్నూలులో రాజధాని ఏర్పాట్లకు ఇంజనీరు

జె. యం. ఫ్రెడరిక్ నియామకం

మద్రాసు, సెప్టెంబరు 1

కర్నూలులో తాత్కాలిక రాజధాని యేర్పాట్ల సందర్భంలో ప్రత్యేక డ్యూటీమీద జె. యం. ఫ్రెడరిక్‌ను సెప్టెంబరు 10వ తేదీనుండి పి. డబ్ల్యు. డి. చీఫ్ యింజనీరుగ నియమించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

రెవిన్యూబోర్డులో రెండవ సభ్యుడుగా ఉంటున్న వి. యస్. హెజ్మాడీ ప్లానింగ్ కమిషన్‌కు కార్యక్రమ నిర్వహణ సలహాదారుగా నియమించబడటం వలన శ్రీ సత్యనాథన్ హెజ్మాడీ స్థానంలో నియమించబడ్డారు. (వి.వి)

మరణ సుంకాల బిల్లులో నిర్వచనాలు

ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

మరణ సుంకాల బిల్లుపై నేడుప్రజాసభ చర్చ కొనసాగించినపుడు, "దాన ధర్మాల" పదం నిర్వచనానికి ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణను ఆర్థికమంత్రి దేశముఖ్ ఉపసంహరించుకున్నారు. ఈ సవరణపై రెండు రోజులుగా తీవ్ర వాగ్వాదం సాగుతోంది.

ప్రభుత్వ సవరణను ఉపసంహరిస్తూ ఆర్థిక మంత్రి మరొక సవరణను ప్రవేశ పెట్టారు. ఈ సవరణ ప్రకారం, వీదలకు సహాయం, విద్య, వైద్య సహాయం ఇతర ప్రజోపయోగకర కార్యాలు దాన ధర్మాల క్రిందకు వస్తాయి. సవరణలో మత ప్రసక్తి ఏమీ లేదు.

శ్రీ యస్. సి. ఘటర్జీ (హిందూ మహాసభ) ఆర్థిక మంత్రి సవరణ విశేషవంతమైన దన్నారు.

శ్

పనులు కల్పించుటకై రోడ్లు, గండ్ల మరమ్మతు

ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రాజోలు శాసన సభ్యుని విజ్ఞప్తి

రాజోలు, ఆగస్టు 31

వరదలవలన నష్టపడిన రాజోలు తాలూకాలో ప్రజలకు పనులు కల్పించేటందుకై రహదారులు, పంటగట్ల మరమ్మతులకు పూనుకోవాలని కోరుతూ శాసనసభ్యులు శ్రీ గంటి నాగేశ్వరరావుగారు ఇల్లా ప్రకటిస్తున్నారు :

"ఈనెల 14 మొదలు 18 వరకు వచ్చిన వరదలతో రాజోలు తాలూకాలోని మా నేపల్లి ఫిర్కా పూర్తిగాను, కడలి, రాజోలు ఫిర్కాల లోభాగాలు చాలా దెబ్బతిన్నాయి. మొత్తం 25 గ్రామాలు పూర్తిగానో, భాగమాత్రమేనో వరద దెబ్బకు గురి అయాయి. ఇంచుమించు పేమి ఇళ్ళు పూర్తిగా పోయాయి. 2 పేలు యిళ్ళు కొన్ని గోడలు కూలిపోయి, పశరాలు కూలి, గోడలవానా కూలడానికి సిద్ధంగావుండే హెచ్చుమరమ్మతు లవసరం అయివున్నాయి.

"ప్రజలకు తలదాచుకొనేటందుకు చోటులేక పోవడంతోపాటు తినడానికి తిండికూడాలేదు. వైనబట్టలేదు. వ్యవసాయ కూలీలు పెద్ద గ్రామాలలో తాటిపళ్ళుతిని రోగాలకు గురి అవుతున్నారు.

"రాజోలు, గుడిమూల, లగ్గన్న పేట గ్రామాల్లో కలరావ్యాపించింది. మూడు నెలలనుంచి జగ్గన్న పేటలో వున్న మశూచివ్యాధి అధికారుల అలక్ష్యం వలన నేటికీ వెనుకబట్టలేదు. సరికదా గొద్దాడవకూడా వ్యాపించింది.

వరదలమూలంగా గండ్లుపడి గన్న వరం-రాజోలురోడ్డుకు వాగుల్లంకవద్ద పెద్దపెద్దగండ్లు పాలుగుపడి ఆరోడ్డున రహదారి నిలిచిపోయింది. పాశర్లపూడి-రాజోలురోడ్డుకు వరంవద్దపడిన గండి మూలంగా ఆవైపున రహదారి నిలిచిపోయింది. బయటి ప్రపంచంతో వున్న సంబంధాలు తెగిపోవడంవలన వైనంచి సహాయం వచ్చేదారికూడాలేక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు.

"కనక ప్రభుత్వం వెంటనే ఏటిగట్టలను, రహదార్లను బాగుచేయించడానికి పూనుకొని ప్రజలకు వెంటనే పనులు కల్పించాలి. చౌకడిపోలద్వారా బియ్యం సరఫరా చెయ్యాలి. పనులను కల్పించేవరకూ ఉచితంగా బియ్యం సరఫరా చెయ్యాలి.

"తాలూకాలో వ్యాపిస్తున్న అంటువ్యాధులను నిరోధించడానికై వెంటనే చర్యలను తీసుకోవాలి."

పంచాయితీలు చొరవతో ధన, ధాన్య, వస్త్ర పశుగ్రాస సేకరణకు పూనుకోవాలి

పాలకొల్లు సెప్టెంబరు 1

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం మొన్నను పాలకొల్లులో జరిగింది. శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

రిపోర్టు అవంతరం ఈనాడు రైతాంగాన్నెదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు చేశారు.

గోదావరి వరద బాధితులను ఆదుకోడానికి ప్రతి పంచాయితీ చొరవ తీసుకుని ధాన్యం, ధనం, వస్త్రాలు, పశుగ్రాసం విరివిగా సేకరించి పంపాలనీ, ప్రభుత్వమూ ప్రజలు తమ శక్తి వంచన లేకుండా తోడ్పడాలనీ, నష్టపడినవారికి ప్రభుత్వం అప్పులుఇవ్వాలని కోరారు.

ఈ సంవత్సరం తాలూకాలో 8 వేల సభ్యత్వం చేర్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

వరదబాధితులకు రాయలసీమ తోడ్పాటు

శాసనసభ్యులు

శ్రీ యన్. వెంకటయ్య విజ్ఞప్తి

మార్కాపురం, ఆగస్టు 28

గోదావరి వరదబాధితులకు సహాయపడే బాధ్యత ఈదఫా రాయలసీమ ప్రజానీకంపై పడిందని, కరువు బాధ నుండి ఇంకా కోలుకొనకపోయినప్పటికి ముఖ్యంగా రాయలసీమ విద్యార్థులు, శాసన సభ్యుల నిధి వసూళ్లకై కృషి చేయాలని కోరుతూ శ్రీ యన్. వెంకటయ్య (యం. యల్. ఏ.) గారు ఒక ప్రకటన చేశారు. తొర్రేడు వగైరా వరదబాధిత గ్రామాలలో వీరు స్వయంగా పర్యటించారు.

రాయలసీమలో కరువు తాండవిస్తున్నప్పటికి, ఏప్రజలైతే భౌతిక, నైతిక సహకారాలిచ్చి ఆదుకొన్నారో వారే ఈరోజున వరదబాధతో కుమిలిపోతున్నారని ఇది రాయలసీమ ప్రజల ఔదార్యానికి 'అగ్నిపరీక్ష' వంటి సమయమని ఆయన అన్నారు.

'కేంద్ర ప్రభుత్వం సైన్యాన్ని పంపాలి'

శ్రీ రాటకొండ నరసింహారెడ్డి సూచన

మదనపల్లె, ఆగస్టు 31

ఆంధ్ర పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ కన్వీనరు శ్రీ రాటకొండ నరసింహారెడ్డిగారు ఒక ప్రకటన చేస్తూ, గోదావరి వరదబాధితులకు ప్రభుత్వం వెంటనే సహాయపడాలన్నారు. ఈసందర్భంలో కేంద్రప్రభుత్వం సైనికులను ఉపయోగించడం ఎంతైనా అవసరమని ఆయన సూచించారు. రాజకీయ పార్టీల వారు అందరూ కలసి వరదబాధితులకు సహాయము సేకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు, గోదావరి జిల్లా అసెంబ్లీ, పార్లమెంటు సభ్యులతో వెంటనే గోదావరి వరద బాధితసహాయకమిటీ ఏర్పడాలన్నారు.

అనంతపురంలో సహాయ కార్యక్రమం

అనంతపురం, సెప్టెంబరు 1

గోదావరి వరదబాధితుల సహాయ నిధికింద రు. 516 ల మొత్తాన్ని కేటాయిస్తూ, గత శుక్రవారంనాడు జరిగిన అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించబడింది.

వరద బాధితుల సహాయార్థం కలెక్టరు శ్రీ యస్. అహమ్మద్‌గారు అధ్యక్షులుగా, అనంతపురం జిల్లాకమిటీ ఏర్పడింది. అనంతపురం జిల్లా రెడ్ క్రాస్‌సంఘంవారు రాజమండ్రి రెడ్ క్రాస్ సంఘం వారికి పేర రు. 500 లు పంపించారు. స్థానిక గిల్డు ఆఫ్ సర్వీసు (సేవాసంఘం) సభ్యులు మొదటి దఫాగా, రు 116 ల నగదు, ఆహార ధాన్యాలు, బట్టలు సేకరించి పంపారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారు, వివిధ సంస్థల విద్యార్థి బృందం కొంత డబ్బు, మరికొంత సరుకు సామాగ్రి సేకరించారు.

గృహనిర్మాణానికి పరికరాలు నిల్వాలి

ఏజన్సీ ప్రజల పరిస్థితి

ప్రభుత్వోద్యోగులపట్టరు రాయదారం

రాజమండ్రి, సెప్టెంబరు 1

నేడు సాయంకాలం 5 గంటలకు ఏజన్సీ ప్రముఖకార్యకర్తలు శ్రీయుతులు కె. వి. అప్పారావు, కిరసం పొన్నుకర, పాలా అప్పారావుపడ్డ, జిల్లా కమ్యూనిస్టు నాయకుడు జి. ఎస్. బాలాజీ వానుగాన్లు ఏజన్సీ డెవలెప్‌మెంటు అధికారు, నల్పేర్ ఇంజనీరు అయిన ఆర్. ఎస్. కులయప్పగారిని కలసి కొని ఏజన్సీ పరిస్థితులను వివరించారు.

రంపచోడవరం తాలూకాలో దేవీపట్నం ప్రాంతంలోను, ఇతరత్రానూ బదిలకు మునిగిన 36 గ్రామాల ప్రజల దురవస్థలను వివరించి తక్షణ సహాయం కొరకు విజ్ఞప్తి చేశారు.

వారు పెట్టిన డిమాండ్లు ఇవి :

ఉచితంగా ఆహారం వెంటనే సప్లయిచేస్తూ, పనులుకల్పించి, వానితో పాటు చౌక డిపోలను తెరవాలి.

ఊళ్ళలోని మరికి, దుర్వాసన పోగొట్టడానికి తగిన మందులతో ఆరోగ్యశాఖ ఉద్యోగులను పంపాలి.

ఇప్పటి కట్టుబట్టలతో ఇంటికు వెనుకలపై స్థలాలను ఇవ్వాలి. గృహ నిర్మాణానికి కావలసిన కలప, వెదురు అడవుల నుంచి తెచ్చుకొనేటందుకు ఆటంకాలను తొలగించాలి.

వృత్తి పరికరాలు, విత్తనాలు, ఎరువులు ఉచితంగా సరఫరా చెయ్యాలి.

అప్పులకుస్వంత జామీను చాలును

పోలవరం, సెప్టెంబరు 1

గోదావరి ముంపువలన కూలిపోయిన యిండ్లవారికి ప్రభుత్వం ఇచ్చే అప్పులకు, రెట్టింపు ఆస్తి X లవారి జామీను వుండాలనే మరతును తొలగించాలని పోలవరం తాలూకా యువజన సంఘాధ్యక్షుడు శ్రీ దండుసూర్యనారాయణరాజుగారు కోరుతూ ఈవిధంగా వ్రాస్తున్నారు :

"ఇళ్ళ అప్పులకు మంజూరు చేసేటప్పుడు ప్రతిగ్రామంలో ఒక అనధికార కమిటీద్వారా ఆస్తిపాస్తుల ఖరీదులు తెలుసుకొని ప్రభుత్వం అప్పు ఇస్తుంది. అలాంటప్పుడు అప్పుకోసుకొనే వాని కన్న రెట్టింపు ఆస్తిగల వారు ఆ అప్పుకు హామీ వుండాలనే మరతు అనవసరం. ఆవిధంగా హామీ సంపాదించడం సులభముకాదు. ప్రభుత్వం అప్పు పరిమితిని ఆ ఇంటి విలువనుబట్టిగాని, స్థలం విలువనుబట్టిగాని నిర్ణయించి స్వంత పూచీపై ఇచ్చేటందుకు ఏర్పాట్లు చెయ్యాలి."

ఇండ్లు లేనివారి మాటఏమిటి?

మధ్యతరగతి నిరాశ్రయుల గోడు

రాజమండ్రి, సెప్టెంబరు 1

అద్దెయిండ్లలో బ్రతుకుతూ, ఆ యిండ్లలో సర్వస్వం కోల్పోయిన మధ్యతరగతి ప్రజలకు దురవస్థలలోనే ప్రభుత్వ సహాయం అత్యవసరమని శ్రీ జి. రంగారావుగారు ఇల్లా వ్రాస్తున్నారు:

"ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం కొద్దో, గొప్పో సహాయం ఇస్తుంది. అమాత్రమైనా సహాయం ఇవ్వనందుకు అభినందించవలసిందే.

"ఈ వరదలతో ఇళ్ళు స్థలాలు గల వారేగాక, అద్దె యిళ్ళలో కాపురముంటూ గుమాస్తాలుగానో, చిన్న చిన్న వర్తకాలతోనో జీవించే కుటుంబాలు ఎన్నో సర్వస్వం కోల్పోయి పై బట్టలతో నడివీధిలో వున్నారు. వీరికి ప్రభుత్వం యిచ్చిన సహాయమల్లా నూరు రోజులకు ఉచిత రేషను, ఒక మలేరియా ఇంజక్షనూ మాత్రమే.

"ప్రభుత్వం వీరి విషయంగా మనించి తక్షణం వీరికి వసతులు చూపాలని కోరుతున్నాను."

ప్రభుత్వ ఉచిత ఆహార సప్లయి

మరికొంతకాలం వుంటుందని మంత్రి ప్రకటన

మదనపల్లి, సెప్టెంబరు 2

అమలాపురం, భద్రాచలం తాలూకాలలో వరదబాధితులకు యివ్వబడుతూన్న ఉచిత భోజన సరుపాయం యికముందుకూడ కొనసాగించబడుతుందని రెవిన్యూమంత్రి మాణిక్యవేలు నాయుకర్‌గారు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. చర్లగోపాలస్వామి మంత్రిగారు గోదావరి గట్టుకు, యితర కాలువలకు పడ్డ గండ్లన్నీ సెప్టెంబరు ఆఖరుకల్లా పూడ్చబడటం పూర్తి కాగలదని చెప్పారు. (వి. వి.)

వరద బాధితుల నుండి అదనపు ధరలు వసూళ్లు

అంకంపాలెం, నార్కెడమిల్లి పద్దు బియ్యం అమ్మకంలో వైపరీత్యం

అంకంపాలెం, ఆగస్టు 29

అంకంపాలెం (కొత్తపేట తాలూకా) గ్రామంనుంచి శ్రీ మద్దిపాటి సత్యనారాయణ గారనే రైతు తమ గ్రామ ప్రజలనుంచి చౌకడిపోలో బియ్యానికి కుంచానికి రెండణాల చొప్పున అధికారులు అదనపుధర వసూలుచేశారని వివరిస్తూ ఇలా వ్రాస్తున్నారు.

"కొత్తపేటతాలూకాలోని అంకంపాలెం, నార్కెడమిల్లి గ్రామాలకెదురుగా గోదావరి గట్టుకు 600 అడుగుల వెడల్పున 80 అడుగులలోతున పెద్ద గండిపడింది. ఆ గండికి 2, 8 ఫర్లాంగుల లోనే వున్న మా గ్రామాలు ఏమయి వుంటాయో వూహించుకోవడం కష్టం కాదు.

"నూర్భాములున్నిటా ఇసుక మేటలు వేసింది. ఇళ్ళన్నీ కూలిపోయి గోతులు పడిపోయాయి. వరద వచ్చి అప్పుడే 15 రోజులయినా నేటివరకు ప్రజలకు గాని, ఊరి పశువులకుగాని గుప్పెడు బియ్యం, పిడికెడు గడ్డి దొరకలేదు.

"ప్రభుత్వం నేటి వరకు సర్వస్వం కోల్పోయిన ఈ గ్రామ ప్రజలకు ఒక బస్తా బియ్యంకూడా పంచలేదు. 23,24 తేదీలలో 30 బస్తాల బియ్యం తెచ్చి చౌకడిపో తెరిచామన్నారు. దానిలో కుంచం రు 2-1-0 కు అమ్ముతామని టముకు వేయించారు. కాని తీరా కొనడానికి వెడితే కుంచం రు. 2-3-0 లు వసూలు చేశారు. ఇదేమంటే తరుగు వచ్చిందన్నారు. ఆ విధంగా సాయం చేయకపోవడం సరికదా ఆ రెండు రోజుల్లో మావూరి ప్రజలనుంచి రు. 67-8-0 అదనంగా వసూలు చేశారు. ఇది చాల అన్యాయం.

"మా గ్రామాల విషయం ఆంధ్ర ప్రజానీకం గుర్తుంచుకొని సహాయం చెయ్యాలనీ, ప్రభుత్వం సహాయపడేటట్లు చేయాలనీ తప్ప నేను కోరేది వేరేమీ లేదు."

అత్రేయపురంలో ఉచితంగా ధాన్య పంపకం

తూ॥ గో॥ జిల్లా అత్రేయపురంలోని ప్రజలు ధాన్యం వసూలుచేసి కూలివాలి తక్క విపరీతంగా బాధపడుతున్న వ్యవసాయ కూలీలకు తల ఒక్కంటికి మంచెడు ధాన్యం పంచి పెట్టారు.

ఇందుపల్లి పంచాయితీచే రు. 116 విరాళం

కృష్ణాజిల్లా ఇందుపల్లి పంచాయితీ బోర్డు వారు ఆగస్టు 31 వ తేదీన సమావేశమై గోదావరి వరద బాధితుల సహాయార్థం రు. 116/- విరాళం యిస్తూ తీర్మానించారు.

ఇందుపల్లి విద్యార్థుల వసూళ్లు

ఇందుపల్లి బోర్డు హైస్కూలు విద్యార్థి ఫెడరేషన్ తరపున 32-2-9 వసూలు చేశారు. రాజమండ్రి ఐక్య రిలీఫ్ కమిటీకిపంపుటకు నిర్ణయించారు.

మందపాడులో వసూళ్లు

కృష్ణాజిల్లా గుడివాడ పట్టణానికి చెందిన మందపాడు గ్రామంలోని యువకులు గోదావరి వరదబాధితుల సహాయార్థం రు. 11-7-0; బియ్యం 21½ శేర్లు; బట్టలు 18 వసూలుచేశారు.

సాలూరులో సహాయక కమిటీ స్థాపన

శ్రీకాకుళంజిల్లాసాలూరుతాలూకా ఆరికతోట గ్రామంలో పురప్రముఖుల సమావేశంలో గోదావరి వరదబాధితుల సహాయక కమిటీ ఏర్పాటుచేశారు. కమిటీకి అధ్యక్షులుగ శ్రీ వకిలం మిన్నారావుగారు, ప్రధాన కార్యదర్శిగ శ్రీ ఆకుండి రామం, కోశాధికారిగ, శ్రీ వి. యస్. ప్రకాశరావుగారు, సభ్యులుగా శ్రీ లక్కు విశ్వనాథం గారు, శ్రీ సాల్మన్‌గారు ఎన్నుకోబడ్డారు.

సమావేశానికి శ్రీ డాక్టర్ లివింగ్‌స్టన్ గారు అధ్యక్షత వహించారు.

కానూరులో రు. 217 వసూళ్లు

విజయవాడ తాలూకా కానూరు గ్రామంలోని యువకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు అన్ని వర్గాలకు చెందిన మొత్తం ప్రజలు కలసి రు 217-0-0 లు వసూలుచేసి రాజమండ్రిలోని వరద బాధితుల సహాయకమిటీకి పంపినారు. పనులు లేక పస్తులతో బాధపడుతున్న వ్యవసాయ కూలీలు సైతం విరాళాలివ్వటం ప్రత్యేకంగా గమనించ తగ్గ విషయం.

రొంపిచర్ల యువకుల కృషి

చిత్తూరుజిల్లా రొంపిచర్ల యువకుల సంఘ సభ్యులు ఇంటింటికి వెళ్ళి గోదావరి వరద బాధితుల సహాయనిధి కింద రు. 18-10-2 లు నగదు, ఒకకొత్తిచీర సేకరించారు.

తిరువూరులో వసూళ్లు

కృష్ణాజిల్లా తిరువూరులో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన గోదావరి వరద బాధితుల సహాయార్థం వసూలు చేసిన నిధిలో 125 రూ॥లు ఇంతవరకు రాజమండ్రిలోని ఐక్య సహాయ కమిటీకి పంపబడినవి. 65 శాల్తీల బట్టలుకూడా వసూలైనాయి.

తిరువూరు అభ్యుదయ నాట్యమండలివారు ఆగస్టు 29 వ తేదీన విచిత్ర వేషాలతో గ్రామమంతా తిరిగి 33-6-9 రొక్కం, బియ్యం, కొన్నలు ఆమ్ముగా వచ్చిన 7-0-0, 80 శాల్తీల బట్టలు వసూలుచేశారు.

చింతలపూడిలో వరద సహాయవిధి

పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడిలోని పీపుల్స్ పబ్లిక్ గ్రంథాలయ కమిటీవారు, ఇంకా కొందరు కలిసి వరద బాధితుల సహాయనిధికి రు 35/- లు విరాళాలు వసూలుచేసి రాజమండ్రి ఐక్య రిలీఫ్ కమిటీకి పంపారు. హైస్కూలు విద్యార్థులు, విద్యార్థినులు యింటింటికి తిరిగి విరాళాలు వసూలు చేస్తున్నారు.

టెహరాన్‌లో ఇద్దరు మాజీ మంత్రుల అరెస్టు

టెహరాన్, సెప్టెంబరు 2

ముసాదిక్ మంత్రి వర్గంలో న్యాయ విద్యాశాఖలను నిర్వహించిన యిద్దరిని నేడు టెహరాన్‌లో అరెస్టుచేసి జైల్లో వుంచారు. అందులో ఒకరి పేరు లుత్ఫీ రెండవవారి పేరు అష్కేర్.

ఇప్పటికి పదిరోజులుగా ముసాదిక్ అనుయాయులను, టుడే పార్టీవారిని వారి సానుభూతిపరులను వెతికి వెతికి అరెస్టు చేస్తున్నారు.

ముసాదిక్ ఇంటిపై దాడిచేసి ఆయిం టిని చేలమట్టం చేసినతర్వాత ఇంట్లో సామానంతను పా అనుచరులు దోచుకొన్నారు. ఆ సామానులో కొంత ఇప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

రంగూన్ పరిసరాల్లో కొమింటాంగ్ ముఠా

రంగూన్, సెప్టెంబరు 2

రంగూన్‌కు 8 మైళ్ళ దూరానగల థాడన్ అనే ప్రాంతంలో బర్మా ప్రభుత్వ సైనికులకు, కొమింటాంగ్ సైనికులకూ ముఖాముఖీ యుద్ధం జరుగుతోంది. కొమింటాంగ్ ముఠాతో కొంతమంది కమ్యూనిస్టులూడా చేరారు. అంతాకలిసి సుమారు మూడు వందల మంది ఉంటారు.

కొమింటాంగ్ ముఠా సైనికులు టెలిగ్రాఫ్, టెలిఫోను తీగలు తెంపి వేశారని, అధికారులంటున్నారు.

ఈ థాడన్‌నగరం చుట్టూ రబ్బరు పత్తి, పుమ్మలంగా ఉత్పత్తి అవుతుంది 1948 నుంచి ఇక్కడ కారెన్లు బాగా బలాన్ను కొన్నారు. ఇదీవల వరదల మూలంగా ఈ ప్రాంతం మొత్తం భూగర్భంతో నీరయిపోయింది. ఆ అవకాశాన్ని తీసుకొని వీరు దాడి సాగించారు.

వరదతో దెబ్బతిన్న సేవానిరతి దెబ్బతినలేదు

వరదతో విపరీతంగా నష్టపడిన కపిలేశ్వరపురం గ్రామ విద్యార్థులు ఒక రు 200/- చిన్నవి, రు 100/-; ప్రతి హోటలు, సినిమాహాలు నుండి ఒక రోజు ఆదాయం; ప్రతి చౌకడిపో నుండి రు 25/- (ఐచ్ఛికంగా) ఇంకా ఇతర విధాలుగను వసూలు చేస్తారు.

(వి. వి.)

నీరు సరఫరాకాక 2 వేల ఎకరాలు బీడు

ప్రభుత్వం విచారణ జరిపి అధికార్లపై చర్యతీసుకోవాలని శాసన సభ్యుని సూచన

బందరు, సెప్టెంబరు 1

బందరు తాలూకా శాసన సభ్యులు శ్రీ గుండాబత్తుల అంజనేయులుగారు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు.

బందరు తాలూకా డెల్టాకు చివరనున్న బంటుమిల్లి కాలువ క్రింద కృష్ణి పన్నునుండి లక్ష్మీపురం లాకు వరకు సుమారు 2000 ఎకరాలు సాగు గాకుండా మిగిలిపోయి వున్నది ఊడ్చిన భూమి కూడ కొన్ని వందల ఎకరాలు నీరు అందక ఎండిపోవుచున్నది.

గడచిన రెండు సంవత్సరాలలో కూడ ఈ ప్రాంతంలో కొన్ని వందల ఎకరాలు సాగు గాకుండా మిగిలిపోయింది, సాగులు ప్రారంభమైనప్పటి నుండీ ఈ ప్రాంతపు రైతులు, రైతు సంఘము నీటికోసం మనాజ్లు, పెద్ద గ్రాములు యీనాటివరకు పంపుతూనే యున్నారు.

కాని సబ్ డివిజనల్ ఆఫీసరు (కవుతరం) ఎగ్జిక్యూటివు యింజనీరుగార్లు రైతులకు బాధ్యతా రహితమైన జవాబులిచ్చి నిర్లక్ష్యంగా ప్రవర్తించారు.

కృష్ణ ఆనకట్ట దెబ్బతిన్నందున నీరు అందడం లేదని జవాబులు చెప్పారు. కాని మెయిన్ కాలువకు కవుతరం వద్ద, దర్గుమిల్లివద్ద గండ్లు పెట్టబడ్డాయి కమలాపురం నుండి లక్ష్మీపురం వరకు కాలువ శక్తికి మించి నీరు పరిధి పైపులు యివ్వబడ్డాయి. కొందరు భూస్వాములకు ప్రత్యేకంతూములు ఇవ్వబడ్డాయి. ఈవిధంగా జరిగినందువలనే యింతవరకు దిగువకు సక్రమంగా నీరు అందలేదు.

సాగుకాక 2 వేల ఎకరాలు మిగిలిపోతే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కాలువ చివరకువెళ్ళి చూచివచ్చి యస్. ఇ గారికి ఆగస్టు 22 తేదీకే కాలువ క్రింద సాగు అంతా పూర్తి అయినట్లుగా రిపోర్టు యిచ్చారని తెలుస్తూంది.

సెప్టెంబరు 1 వ సూపరిన్‌టెండెంటు యింజనీరుగారిని కలుసుకొని పై విషయాలన్నీ తెలియజేసి స్వయముగా వచ్చి సాగు కాకుండా మిగిలిపోయిన సుమారు 2 వేల ఎకరాల భూములను తనిఖీ చేయవలసిందని రాశాను.

పక్కన ఆకేళ్ళ యిప్పంపులను ఎనుగర్కొంటు కూడా పరిసర గ్రామాలన్నీ కూడా తిరిగి వరద బాధితులకు సహాయార్థం రు 30 లు వసూలు చేశారు.

శ్రీ సత్యనారాయణ పర్యటన

కార్యక్రమంలో మార్పులు

రాజమండ్రి, సెప్టెంబరు 1

వరద రిలీఫ్ కమిషనర్ శ్రీ సత్యనారాయణగారు లోగడ ప్రకటించబడినట్లు సెప్టెంబరు 9 వ తేదీన పశ్చిమపట్నం కాక, గుంటూరులో పోలవరం వరలెరు. 10 వ తేదీన పోలవరంనుండి రాజమండ్రిచేరి 11 వ తేదీన మద్రాసు వెళ్ళుతారు.

బీహార్ వరద బాధితుల ప్రదర్శన

తక్కువ అప్పులు, పనులు కల్పించాలని కోరిక

బెగుసారీ, సెప్టెంబరు 2

పాట్నాజిల్లాలోని బెగుసారీ సబ్ డివిజనలో అఖిలపక్షనుండు నేడు 1000 మంది వరదబాధితులు ప్రదర్శన గావించారు. కమ్యూనిస్టు నాయకుడు శ్రీ చంద్రశేఖరసింగ్ నాయకత్వం వహించాడు.

ప్రదర్శకులు, వరదబాధితుల కోసం అఖిలపక్ష సహాయక సంఘం స్థాపించాలనీ, తక్కువ అప్పులు విరివిగా మంజూరు చేయాలనీ, భూములులేని వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలనీ కోరారు.

శ్రీ ఉప్పాల రాఘవయ్య నిరశన దీక్షా విరమణ

డిప్యూటీ కలెక్టరు హామీపై

బందరు, సెప్టెంబరు 1

బందరుతాలూకా గాజులపాడి కేసు విచారణలోనున్న శ్రీ ఉప్పాల రాఘవయ్యగారు బందరు సబ్‌జైలులో 28 ఆగస్టు నుండి కొన్ని కనీసకోర్కెల కోసం సాగించిన నిరశన దీక్ష నిన్న సాయంత్రం 6 గంటలలో విరమించారు డిప్యూటీకలెక్టరు స్వయంగా వచ్చి రాఘవయ్యగారితో మాట్లాడి ఆయన కనీస కోర్కెలను ఆమోదించుతానని హామీ యిచ్చిన మీదట ఈ విరమణ జరిగింది.

రాఘవయ్యగారు కోరిన కనీస కోర్కెలివి :

1. ఆరుమాసాల నుండి వాయిదా వేస్తూన్న కేసును త్వరగా విచారణ జరిపించుట, లేదా ఎత్తివేయుట.

2. చదువుకొనుటకు పేపర్లు పుస్తకాలు సప్లయి చేయించుట.

3. తగిన వైద్యసహాయం, ఆరోగ్య రక్షణలు.

రాఘవయ్యగారు నిరశన దీక్షవలన బరువు కోల్పోయినారు కనుక అవసరమైతే కొన్ని రోజులు ఆస్పత్రిలోనే ఉండవలసిందని డిప్యూటీ కలెక్టరు అన్నారు.

ప. గో. జిల్లా వరద బాధితుల సహాయక కమిటీ

జిల్లాలోని శాసన సభ్యులు, ప్రముఖులతో సహకలిపి ఏర్పాటు

ఏలూరు, ఆగస్టు 2

జిల్లా కలెక్టరు ఆఫీసులో నిన్న జరిగిన అధికార, అనధికార ప్రముఖుల సమావేశంలో పశ్చిమ గోదావరిజిల్లా వరద బాధిత సహాయక అధికార కమిటీ ఏర్పరచబడింది.

సమావేశానికి శాసనసభ్యులు శ్రీ గారపాటి సత్యనారాయణ, భూపతి రాజు లక్ష్మీనరసింహరాజు, పసల సూర్యచంద్రరావు, భూపతి రాజు సుబ్బతాతరాజు, మొటుపర్తి కూనే రావుగారలు, జిల్లాలోని యితర ప్రముఖులు, శ్రీ జవ్వాది లక్ష్మయ్య, అద్దేపల్లి సత్యనారాయణ, బోళ్ళి సుబ్బారావు మొదలైనవారు హాజరయ్యారు.

కమిటీకి జిల్లాకలెక్టరు శ్రీ వెంకటస్వామి నాయుడుగారు, అధ్యక్షులుగ, కళ్లి వెంకటేశ్వరరావుగారు కార్యదర్శిగా, శ్రీ జంధ్యాల లక్ష్మన్నగారు కోశాధికారిగ, జిల్లాయందలి, ఎమ్. ఎల్. ఎ. లు, ఎమ్. ఎల్. సి. లు, సభ్యులుగ ఉంటారు.

కమిటీవారు ఈ క్రింది విధంగా విరాళాలు వసూలు చేయుటకు నిర్ణయించుకున్నారు.

రైసుమిల్లు పెద్దని ఒక్కొక్కటి రు 200/- చిన్నవి, రు 100/-; ప్రతి హోటలు, సినిమాహాలు నుండి ఒక రోజు ఆదాయం; ప్రతి చౌకడిపో నుండి రు 25/- (ఐచ్ఛికంగా) ఇంకా ఇతర విధాలుగను వసూలు చేస్తారు.

(వి. వి.)

బెనిడిక్టోవ్ మాస్కో పయనం

బొంబాయి, సెప్టెంబరు 2

భారత దేశంలో సోవియట్ రాయబారి పదవి విరమణ చేసిన బెనిడిక్టోవ్ నేడు సతీసమేతంగా యిచ్చటనుండి విమానంలో జెనీవా బయలుదేరి వెళ్లారు. తరువాత ఆయన మాస్కో వెడతారు.

విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ప్రసంగించుతూ, బెనిడిక్టోవ్, భారతదేశంతో సాంస్కృతిక, స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవాలని సోవియట్ అత్యంతాసక్తితో వున్నదన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు :

"భారత ప్రజల తోడ్పాటుతో ప్రపంచ శాంతి సాధనా ప్రయత్నంలో సోవియట్ మహత్తర విజయాలు సాధింపగలగుతుందనే నా విశ్వాసం."

ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ మన్నుమార్విడి పద్ధతిపై భారతదేశంతో వ్యాపార ఒడంబడిక చేసుకోడానికి సోవియట్ సర్వదా సంసిద్ధమేనన్నారు. ప్రపంచంలో విదేశానికి ఎన్నడూ ఆహార సహాయాన్ని సోవియట్ నిరాకరించలేదన్నారు.

సోవియట్, భారత ప్రజల శాంతి సంస్థాపనకు అనన్యకృషి జరుపుతున్నారనీ భవిష్యత్తులో కూడా ఈ కృషి నిర్విరామంగాను, జయప్రదంగాను జరుగుతుందని తాను హృదయపూర్వకంగా ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

రేడియో

సెప్టెంబరు : 5 శనివారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 6-55 స్వాగతం 7-0 (తె. వా); 7-15 మద్రాసువలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 మద్రాస్ వలె; 1-30 మద్రాస్ వలె; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 4-0 వనితావాణి; సాయంత్రం : 5-30 నందుల శ్రీరామమూర్తి; 5-50 ద్వారం మంగతాయారు : వయొలిన్; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 ఉభయ కుశలోపరి; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము నిక్షేపం రూపకం; 7-30 కల్పలత - శ్రోతలు కోరినపాటలు; 8-0 నందుల శ్రీరామమూర్తి; 8-30 ద్వారం మంగతాయారు: వయొలిన్; 9-0 (ఆం. వా); 9-15 మద్రాస్ వలె; 9-30 నేషనల్ ప్రోగ్రామ్; 11-0 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము : 6-55 స్వాగతము; 7-0 (తె. వా); 7-15 ఉదయగానము; 7-30 బాలానందం; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 ఎస్. వి. పార్థసారథి; 1-30 (ఆం. వా); 1-40 గీత మాలిక; 1-50 (తె. వా); 2-0 వీణ; 2-15 పిల్లల కార్యక్రమము (తమిళము) 4-0 పిల్లల కార్యక్రమం (ఆంగ్లం); 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రము : 5-30 గోటు వాద్యం; 6-15 నాద స్వరం; 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 విద్యానాథ ప్రసంగము ఎస్. కృష్ణమూర్తి; 7-45 జంత్రసమ్మేళనం; 8-0 నాటిక (తమిళము); 9-0 (ఆం. వా); 9-30 నేషనల్ ప్రోగ్రామ్; 11-0 సమాప్తి.

హైద్రాబాద్ (411.0 మీటర్లలో)

ఉదయము : 6-55 ప్రభాతగీతి; 7-0 (తె. వా); 7-15 వీణ శేషాచార్యులు; వీణ; 7-45 జి. శ్రీహరి, బృందం: 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 8-30 కన్నాయాలాల్; 8-45 ఆంథోనీ మాత్యూస్ : వయొలిన్; 9-0 మహమ్మద్ యాకూబ్; మధ్యాహ్నం : 12-30 రాగ్మిణీ; 12-50 (మ. వా); 1-0 కవాలి; 1-40 రామనామసంకీర్తనం; 1-40 మురళి; 1-50 (తె. వా); సాయంత్రం : 5-30 కన్నడమున కార్యక్రమము; 6-0 మహమ్మద్ యాకూబ్; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 వీణ శేషాచార్యులు : వీణ; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (క. వా); 8-0 పుస్తక సమీక్ష 8-15 కన్నయాలాల్; 8 30 ఆంథోనీ

భారతదేశ రక్షణదృష్ట్యా హైద్రాబాద్ సంస్థాన విభజన అత్యావసరం

శ్రీ సుందరయ్యగారి ఉద్ఘాటన

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాందోళన జరిగిన తరువాత-భాషల ప్రాతిపదికపై భారతదేశంలోని రాష్ట్రాలను పునర్విభజించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చివుంటే ఎంతో బాగుండేది. కాని యిప్పుడు రాష్ట్రాల పునర్విభజన ఎలా జరగాలన్న విషయాన్ని పరిశీలించడానికి ఉన్నతాధికారులతో కమిషన్ నియమించుతానని ప్రభుత్వం అంటోంది.

కమిషన్‌ల తంతుకు స్వస్తి చెప్పాలి

ఈకమిషన్‌లతో అందరంవిసుగెత్తిపోయాం. కమిషన్ తరువాత కమిషన్ కమిటీ అనంతరం కమిటీ నియమించబడింది. మోతీలాల్ కమిటీ రిపోర్టు, ధార్ కమిటీరిపోర్టు, జె. వి. పి. రిపోర్టు ఇలా అనేక కమిటీలు యిదివరకు ఈ సమస్య పరిశీలించడం జరిగింది.

భారతదేశంలో రాష్ట్రాలు ఏ పద్ధతిలో నిర్మించబడాలో ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకోడానికి కాంగ్రెసు పార్టీకి 30 సంవత్సరాలకాలం చాలలేదా? మళ్ళీ యింకో కమిషన్ వేయవలసిన అవసరం ఏమిఉంది? ఈ కమిటీల నియామానికి యింకా స్వస్తి చెప్పి, 1954 అక్టోబరు ఒకటికి ఇతర భాషారాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, పంజాబీ రాష్ట్రాలను ఏర్పరచడం తమ ఉద్దేశ్యమని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి. ఆ తేదీ లోపున ఆ రాష్ట్రాల సరిహద్దుల నిర్ణయానికి ఒక సరిహద్దు కమిషన్‌ను నియమించాలి.

భాషారాష్ట్రాల నిర్మాణానికి సులభమార్గం

భాషారాష్ట్రాలు ఏర్పడటం అంతకష్టమైన పని కానే కాదు. ఇప్పుడున్న తిరువాన్‌కూర్-కొచ్చిన్‌కు మలబార్ తదితర మలయాళీ ప్రాంతాలను కలిపితే ఐక్యకేరళ ఏర్పడుతుంది. హైద్రాబాద్, మద్రాసు, బొంబాయి రాష్ట్రాల్లోని కన్నడ ప్రాంతాలను మైసూరుకు కలిపివేస్తే సంయుక్త కర్ణాటక ఏర్పడుతుంది. అలాగే బొంబాయి, హైద్రాబాద్, మధ్యభారతదేశాలలో మరాఠీప్రాంతాలను కలిపితే సంయుక్త మహారాష్ట్రం కాగలదు. భాషారాష్ట్రాల దేశైక్యతకు భంగకరం కాదనే వాదనతో ఈసమస్యను పెక్కక్కు సెట్టడం ఎంత మాత్రం పనికిరాదు.

హైద్రాబాద్ సంస్థాన విభజనావశ్యకత

హైద్రాబాద్ సంస్థానాన్ని వెంటనే విభజించాలని డిమాండ్ చేస్తూ సుందరయ్యగారు యిలాఅన్నారు:

భారతదేశ రక్షణకే ప్రభుత్వం నిజంగా ప్రాధాన్యత యిస్తున్నట్లయితే హైద్రాబాద్‌ను విభజించడం దాని మొట్టమొదటి కర్తవ్యం. 2 వందలసంవత్సరాలుగ తెలుగు, మహారాష్ట్రకన్నడ ప్రజలకు జైజాంసంస్థానం బందిఖానాగాఉంది. అంతేకాదు. ఇండియాలో ప్రత్యేక హైద్రాబాద్ డొమినియన్ స్థాపనకు బ్రిటిషు సామ్రాజ్యవాదులతో ఈ నైజామే రాయబారాలు సాగించాడు. ఈ నైజామే పాకిస్తాన్ ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించాడు. కాబట్టి భారతదేశ ఐక్యత భారతదేశ రక్షణ అని మాటిమాటికి మాట్లాడేవారంగా హైద్రాబాదు సంస్థాన తక్షణ విభజనను డిమాండు చేయాలని కోరుతున్నా. అప్పుడే విశాలాంధ్ర ఐక్య కర్ణాటక, సంయుక్త మహారాష్ట్రాలు ఏర్పడే అవకాశం కలుగుతుంది.

ఆ తరువాత సుందరయ్యగారు ఆంధ్ర బిల్లులోని వివరాలను గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. భాషా రాష్ట్రాలను గురించి డాక్టర్ కట్జూ తేల్గిగా మాట్లాడినందుకు తన ఆక్షేపణ తెలిపారు. అలాగే ఆంధ్ర - తమిళుల మధ్యగల అభిప్రాయ భేదాలను, కోస్తా రాయలసీమ ప్రజలమధ్యగల అభిప్రాయ భేదాలను తన వాదనలకు డాక్టర్ కట్జూ వినియోగించుకొనడం బాధ్యతగల మంత్రికి తగినపని కాదన్నారు.

రాజధాని రభసకు కారణం కాంగ్రెసే

ఆంధ్ర రాజధాని సమస్యనుగురించి ప్రస్తావించి సుందరయ్యగారు యిలాఅన్నారు:

ఎవరికీ సమ్మతంగాని కర్నూలు (రాయలసీమ - ఆంధ్ర) గారు మాట్లాడుతూ నిన్నటం జరగడానికి బాధ్యులంతా కాంగ్రెసువే రాజధాని రభసకంతటికీ కాంగ్రెసే కారణం. హైద్రాబాద్ సంస్థానాన్ని విభజించి వుంటే ఏమీచేయ లేకుండా హైద్రాబాద్ సమస్యగా ఆంధ్ర రాజధానిగా ఏర్పడివుండేది. అసలు "తాత్కాలిక" "శాశ్వత" రాజధాని అని సూచించడంలోనే ప్రభుత్వ అపరాధమంతా ఉంది. అసలు "తాత్కాలిక" రాజధాని అంటే అర్థమేమిటి? ఒక యేడాదిలో హైద్రాబాద్‌ను విభజించుతా మని మీరు వాగ్దానం చేసి ఉంటే అందులో అర్థం ఉండేది. అలాంటిది ఏమీ లేనప్పుడు కేవలం ఆంధ్రులలో చీకాకులు తీసుకొని రావడానికి ఈ "తాత్కాలికం" అన్న పదం ఉపయోగించబడిందని చెప్పవలసి వస్తుంది.

రాజధాని సమస్యపై రెండు సార్లు ఓటింగ్ జరిగిన విషయాన్ని సుందరయ్యగారు తెలుపుతూ మొత్తం 138 సభ్యులలో 72 మంది గుంటూరు - విజయవాడకు అనుకూలంగా ఉన్నారని స్పష్టం చేశారు. వీరిలో కమ్యూనిస్టులే గాక కాంగ్రెసు వామపక్ష, తదితర పార్టీలవారు కూడా ఉన్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులలో ఇంకా కర్నూలుకే కట్టుబడి వుండటానికి కారణమేమిటని ప్రశ్నించారు.

ఆయనింకా యిలా అన్నారు:

గుంటూరు - విజయవాడ ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదించాలి. లేదా వెంటనే మరల రాజధాని నిర్ణయానికి ఆంధ్ర శాసనసభ్యుల సమావేశాన్ని జరపాలి.

బళ్ళారిలో ప్లెబిసైట్

బళ్ళారి సమస్యను గురించి మాట్లాడుతూ యిలా అన్నారు:

బళ్ళారి తాలూకాలోని నూరు ఫిర్కాల్లో ఆంధ్ర, కన్నడిగులు దాదాపు సరిసమాన సంఖ్యలో వున్నారు. వీరుగాక 40 వేల మంది ముస్లిములున్నారు. వారిపై అంతా ఆధారపడివున్నది. అందువల్లనే ఈపరిస్థితులల్లో ప్లెబిసైటుద్వారా ఆప్రాంతప్రజల భవితవ్యాన్ని నిర్ణయించాలని మేము కోరుతున్నాం. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనేందుకు అంతకంటె వేరే మార్గం లేదు.

హైకోర్టులాయరైన డాక్టర్ కట్జూ సామాన్యప్రజలకు రాజధాని కంటే హైకోర్టే ఎక్కువ అవసరమని చెప్పారు. ఇంతకంటే తెలివి తక్కువ వాదన మరొకటి లేదు. ప్రజల భాషలోనే న్యాయస్థానాలు తమ వ్యవహారాలను జరిపేందుకే మేము ప్రత్యేక హైకోర్టును కోరాం.

ఆంధ్రలో ప్రత్యేకహైకోర్టు 1954 జూన్‌కు ఏర్పడాలని మద్రాసు శాసనసభ ఏకగ్రీవంగా కోరింది. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను 55 జనవరి వరకు ఎందుకు పొడిగించవలసి వచ్చిందో తెలియడంలేదు. హైకోర్టు స్థల నిర్ణయంపై ఆంధ్ర శాసనసభ్యుల అభిప్రాయాన్ని రాష్ట్రపతి మన్నించవచ్చునని సందేహాస్పదంగా బిల్లులో పొందుపరచారు.

ఆస్తి అప్పుల విభజన సమస్య

ఆస్తి అప్పుల విభజన సమస్యపై సుందరయ్యగారు మాట్లాడుతూ అది జనాభా నిష్పత్తి ననుసరించి జరగాలని కోరారు. అది ఎలాంటి సందేహాలకు తావు కల్పించని పరిష్కార మార్గమని స్పష్టం చేశారు. ఆతరువాత ప్రభుత్వం అనుసరించుతున్న పక్షపాతవైఖరిని సుందరయ్యగారు విమర్శించుతూ త్రివేది సలహా సంఘంలోకి కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధిని ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. దీని అర్థం పరిపాలిస్తే కాంగ్రెసు పరిపాలించాలి లేదా, రాష్ట్రపతి పరిపాలన ఉండాలని వారి ఉద్దేశ్యమైనట్లు కనపడటంలేదా? అలా కాని పక్షంలో అసెంబ్లీలోకల్లా పెద్ద పార్టీగా ఎన్నుకోబడిన కమ్యూనిస్టు పార్టీని భాగస్వామిచేయకపోవడంలో భావమేమిటి? 140 స్థానాలలో 50 స్థానాలు గల కాంగ్రెసు ఏదోవిధంగా అధికారం సంపాదించి పార్టీని బలపరచుకోవాలని చూస్తున్నది. ఇలాంటి చదరంగాలతో కాంగ్రెసు తన పరిపాలనను ఎంతోకాలం నాగించలేదని హెచ్చరించుతున్నా.

శ్రీ కోటయ్య (కాంగ్రెసు - ఆంధ్ర) గారు మాట్లాడుతూ ఎవరికీ సమ్మతంగాని కర్నూలు (రాయలసీమ - ఆంధ్ర) గారు మాట్లాడుతూ భారతదేశంలోని రాష్ట్రాల పునర్విభజనకు కాంగ్రెసు చేసిన వాగ్దానాలు ఎట్టకేలకు నెరవేరుతున్నాయన్నారు. ఈ బిల్లు తనకు పూర్తిగా సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ విశాలాంధ్ర కోసం కనిన కలలు, ఆశించిన ఆశయాలు ఫలించడానికి యిది మార్గం ఏర్పరచుతుంది గాబట్టి బిల్లును బలపరుస్తున్నానన్నారు. "మన సమస్యస్థానం హైద్రాబాద్, వ్యవధి రెండు సంవత్సరాలు, మార్గం కర్నూలు మీదుగా" అని రామారావుగారన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రసంగం విని తాను ఆశ్చర్యపడ్డానంటూ యిలా అన్నారు:

ఇటీవలనే ఆయన విదర్భ, మహారాష్ట్రాల నిర్మించాలన్న డిమాండ్‌ను బలపరచుతూ మాట్లాడినట్లు పత్రికల్లో చూశాను. ఈ వేళ కూడా భాషా రాష్ట్రాలను బలపరచుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించుతూ త్రివర్గకు ఆ సిద్ధాంతాన్ని వ్యతిరేకించుతూ తనప్రసంగాన్ని ముగించారు. డాక్టర్ అంబేద్కర్ రాజకీయంగా గందరగోళం మనిషి.

పాశ్చాత్య రాజ్యాంగ వ్యవస్థల అనుకరణ కూడదు

అంబేద్కర్ స్విట్జర్లండ్, కెనడా రాజ్యాంగ చట్టాల ననుసరించి మైనారిటీలకు రక్షణలను పొందుపరచాలని కోరారు. పాశ్చాత్య దేశాల రాజ్యాంగ వ్యవహారాలను నేను తెలియనివాడిని కాను. ఒక్క విషయాన్ని మాత్రం నేను గట్టిగా చెప్పగలను పశ్చిమ రాజ్యాలను అనుకరించిన కొద్దీ మనం కష్టాలలో పడతాం. ఆంధ్రలో నిన్నజాతులవారు కష్టాలు అనుభవిస్తారని కూడా అంబేద్కర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రాంధ్రంవుంటే వారికి కష్టాలు ఉండవని ఆయన చెప్పగలరా? ఆంధ్రలోని నిన్నజాతులవారు అంబేద్కర్ చేతుల్లోనే ఉంటారని నమ్మకంగా ఎలా చెప్పగలము. నిజానికి ఆంధ్రలోని నిన్నజాతులవారు సుందరయ్యగారి చేతుల్లోకే క్రమేణా పోతున్నారు. ఇది దురదృష్టకరమైన విషయమైనా జరుగుతున్నదిదే.

భూ సమస్యకు ఆంధ్ర రాష్ట్రానికి పొత్తు కలిపినందుకు కూడా అంబేద్కర్‌ను రామారావుగారు విమర్శించారు. నూతనరాష్ట్రంలో భూసమస్య పరిష్కారం కాగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

కొంతమంది ఆంధ్ర మిత్రులు గోదావరి వరదలదృష్ట్యా ఆంధ్ర రాష్ట్రం అక్టోబరు ఒకటిన ప్రారంభం కాగలదా అనే సంశయం వెలుబుచ్చుతున్నారంటూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే తన వ్యవహారం తాను చూసుకోగలదని ఆయన అన్నారు.

రాజధాని విషయంలో ఆంధ్రులకు అన్యాయం

రాజధాని సమస్యను గురించి రామారావుగారు ప్రస్తావించి ఒకప్రక్కన మద్రాసునుండి పంపివేసి మరొకప్రక్క హైద్రాబాద్ అందకుండా ప్రభుత్వం ఆంధ్రులకు అన్యాయం చేసిందన్నారు. కర్నూలు అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు ఖర్చుపెట్ట వలసి వచ్చినా అది కేంద్రమే భరించవలసి వస్తుంది.

రెండురాష్ట్రాలకు అభిప్రాయభేదం వచ్చినప్పుడు దాని పరిష్కారాన్ని రాష్ట్రపతి నిర్ణయానికి కాక ఒక న్యాయస్థాన నిర్ణయానికి వదలడం మంచిదని ఆయన అన్నారు.

భాషారాష్ట్రాల సమస్య ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర సమస్యపట్ల కేంద్రప్రభుత్వం అనుసరించిన విధానం వలన ఆంధ్ర తమిళ ప్రజలమధ్య అనవసర అపోహలకు దారితీసిందన్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణానికి నియమించబడనున్న కమిషన్ దేశమంతగా లిగా తిరగడంకంటే కొన్ని ప్రత్యేక సూత్రాలను అమలుజరపడానికి ఆదేశించబడటం సరియైన మార్గమన్నారు.

శ్రీ సురేంద్ర దివే (పి. యస్. పి - ఒరిస్సా) ఈ బిల్లును భాషారాష్ట్రాల నిర్మాణానికి నాందిగా పేర్కొని వుంటే బాగుండేదన్నారు. ఆలస్యం అయిన కొద్దీ వివిధ ప్రజలమధ్య తగాదాలు రాగలవని హెచ్చరించారు.

శ్రీ యస్. మహతీ (నేమవల్ నియోజకవర్గం - ఒరిస్సా) మాట్లాడుతూ ఉండగా సభ నేటికి వాయిదా వేయబడింది.

"భాషారాష్ట్రాలు వాయిదా వేయరాదు"

కాంగ్రెసు సభ్యుని ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

ఆంధ్రరాష్ట్రబిల్లుపై లోకసభ స్టేట్స్ కౌన్సిల్ చర్చ కొనసాగించింది.

నిన్న ప్రారంభించిన ప్రసంగాన్ని శ్రీ యస్. మహతీ (నేమవల్ డెమొక్రాట్ - ఒరిస్సా) కొనసాగిస్తూ, భాషారాష్ట్రాల నిర్మాణాన్ని వాయిదా వేయవలదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భాషారాష్ట్రాల నిర్మాణం దేశఐక్యతకు అవరోధం కాదన్నారు.

కె. యస్. హెగ్డే (కాంగ్రెసు - హైద్రాబాద్) మాట్లాడుతూ కాంగ్రెసు భాషారాష్ట్రాల నిర్మాణ వాగ్దానాన్ని భగ్నం చేసిందని వాదించేవారు కాంగ్రెసు వైఖరిని పూర్తిగా అర్థం చేసుకోలేదన్నారు. కాంగ్రెసు అధికారంలోకివచ్చినపుడు, భాషారాష్ట్రాలు నిర్మించడమా, లేక పరిశ్రమాలు అసమస్యను వాయిదావేసి, జాతీయ నిర్మాణ కార్యక్రమాలకు పూనుకోవడమా అనే సమస్య ఉత్పన్నమైందని అప్పుడు కాంగ్రెసు రెండవమార్గాన్ని చేపట్టిందని పేర్కొన్నారు.

అంతేగాక, మద్రాసుకూడ కావాలని కోరిన ఆంధ్ర నాయకులే ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మాణం ఆలస్యం కావడానికి కారకులని శ్రీ హెగ్డే అన్నారు. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజనకు పూనుకోవడానికి ఇది తగిన సమయమని, ప్రజలు కూడా భాషారాష్ట్రాలను గాఢంగా వాంఛిస్తున్నందున వాటిని వాయిదా వేయడం అసంతృప్తికి కారణమవుతుందని అన్నారు. సాధ్యమైనంత త్వరగా సరిహద్దు సంఘాన్ని నియమించటం అవసరమని, అది ముందు దక్షిణాదిన పని ప్రారంభించాలని కోరారు. గ్రామాల ప్రాతిపదికపై విభజన జరగాలన్నారు.

బళ్ళారిలో ప్లెబిసైట్ తీసుకోవాలనే సూచనను ఆయన వ్యతిరేకించారు. అలా ప్లెబిసైట్ తీసుకుంటే, భాషారాష్ట్రాలు ఏర్పడి నప్పుడు "వేయి బళ్ళారులు" లేస్తాయన్నారు.

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ సమావేశం

సెప్టెంబరు 13, 14, 15 తేదీలలో

విజయవాడ, సెప్టెంబరు 3

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మద్దూరి చంద్రశేఖరరావు గారు యిలాప్రాస్తున్నారు:

పార్లమెంటులో ఆంధ్ర బిల్లుపై చర్చ సెప్టెంబరు రెండవ వారంలో కూడ కొనసాగుతుందని తెలుస్తోంది. అందుచేత రాష్ట్ర కమిటీ సమావేశం యిదివరకు ప్రకటించినట్లుగా 8 తేదీనుంచి జరుగదు. 13 తేదీకి వాయిదా వేయబడింది. పార్లమెంటులోని రాష్ట్రకమిటీ సభ్యులు రావడానికి వీలుగామార్పు చేయబడింది.

విజయవాడ రాష్ట్ర కమిటీ ఆఫీసులో 13, 14, 15 తేదీలలో సమావేశం జరుగుతుంది. ఎజెండా యిదివరకు పంపినదే. రాష్ట్ర కమిటీ సభ్యులందరూ దీనినే నోటీసుగా భావించి తప్పక హాజరు కావాలని కోరుతున్నాము.

తిరువాంకూర్ కొచ్చిన్ సంస్థానంలో పెరుంచాన్ ఇరిగేషన్ స్కీముకు రాజప్రముఖ్ ప్రారంభోత్సవం జరిపారు.

పునరావాస సహాయక సంస్థ కార్యకలాపాలు

బంధుప్రీతి మయమని ప్రజాసభలో విమర్శ: విచారణ జరిపించాలని డిమాండు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

పునరావాస ఆర్థిక సహాయకసంస్థ కార్యకలాపాలను విచారించడానికి పార్లమెంటరీ కమిషన్ నియమించాలని కేరళ కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ వి. పి. నాయర్ నేడు ప్రజాసభలో డిమాండు చేశారు.

ఈ సమస్యపై నేడు ప్రజాసభలో అరగంటసేపు చర్చజరిగింది. శ్రీ వి.పి. నాయర్ చర్చ ప్రారంభిస్తూ పునరావాస సహాయక సంస్థలో బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం ఎక్కువగా వుందన్నారు. రిటైరైన ఉద్యోగులకు హెచ్చు జీతాలు ఇవ్వటం, సరియైన గ్యారంటీ లేకుండా అప్పులు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ సంస్థలో ఉన్నతాధికారులు శరణార్థుల శ్రేయస్సుకోసం పనిచెయ్యకుండా, తమ బంధువులకు స్నేహితులకు లాభం చేస్తున్నారని విమర్శించారు.

"ఈ సంస్థలో నీచాతినీచమైన విషయాలు జరుగుతున్నాయి. సమర్థత శూన్యం. ప్రభుత్వ కంట్రోలు దాదాపు లేదనే చెప్పాలి. ఈ సంస్థ ఈవరకే 7 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టింది" అని శ్రీ నాయర్ అన్నారు.

500 రూపాయలకు మించి జీతాలు తీసుకునే 24 మంది ఆఫీసర్ల జాబితాను ప్రభుత్వం తనకు అందజేసిందని, యీ జాబితాను ప్రతి ఒక్కరూ చూడాలని శ్రీ నాయర్ చెప్పారు. ఈ సంస్థలో, వేయి రూపాయలు పుచ్చుకొంటున్న ఒక ఉద్యోగి ఆర్థికశాఖ డిప్యూటీ కార్యదర్శి సోదరుడని, ఇతడికి ఇంతకుముందు 800 రూపాయలు మాత్రమే జీతం వచ్చేదని తెలిపారు. ఇంకా అనేక ఉదాహరణలను శ్రీ నాయర్ పేర్కొన్నారు.

ఉద్యోగులపై కోటి రూపాయిలు

శ్రీమతి అమృత్ చక్రవర్తి మాట్లాడుతూ, రిటైరు ఆఫీసర్లకు హెచ్చు జీతాలు ఇవ్వటానికి కారణ మేమిటో? అని ప్రశ్నించారు. ఈ సంస్థ ఖర్చు చేసిన 6 కోట్లలో ఒక కోటి ఉద్యోగులపైనే ఖర్చు చేయబడిన విషయం నిజమేనా అని అడిగారు.

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ గుహా చర్చకు జవాబు చెబుతూ, ఈ సంస్థ స్వతంత్రమైనదని, దీని దైనందిన కార్యకలాపాలలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోనజాలదనిఅన్నారు. అయితే ప్రభుత్వం పర్యవేక్షణ సాగిస్తుందన్నారు.

పునరావాస సంస్థలో బంధుప్రీతి ఎక్కువగా వుందన్న ఆరోపణను ప్రస్తావించి శ్రీ గుహా, ఇతర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగుల బంధువులు ఈ సంస్థలో వుంటే వుండవచ్చునని, మరో ఆఫీసరుకు బంధువనే కారణంపై ఏ అభ్యర్థినీ నిరాకరించజాలమని అన్నారు. ఇలాంటి ఆరోపణలను సభ్యులు అంతగాపట్టి చుకోరాదన్నారు.

"ఎందువల్ల" అని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ గుహా: ప్రభుత్వోద్యోగుల బంధుత్వాన్ని విచారించటం ఈ సభకు గానీ మంత్రికి గానీ సాధ్యంకాదు.

"ఎందువల్ల సాధ్యంకాదు?" అని పలువురు సభ్యులు తిరిగి ఉద్రేకంతో పెద్దగా కేకలు వేశారు. అప్పుడుఅధ్యక్షస్థానంలోవున్న శ్రీ రాంధార్ దాస్ భార్గవ జోక్యం కలిగించుకుని, ఉపమంత్రి ఉపన్యాసానికి అడ్డురావలదని సభ్యులను కోరారు.

శ్రీ యస్. యస్. మూర్తి: ప్రభుత్వం గతంలో చేసిన ప్రకటనలకు విరుద్ధంగా ఉపమంత్రి ఇష్టం మాట్లాడుతుంటే ఎలాచూడగలిగేవడం?

శ్రీ గుహా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, అభ్యర్థుల చరిత్రను పరిశీలించి పనిచేస్తున్నామని, ప్రభుత్వం కనుగొన్నదని అన్నారు. ఈ బోర్డులో పలువురు పార్లమెంటు సభ్యులు ఉన్నారని తెలియజేశారు.

వి. పి. నాయర్: ఈ బోర్డుకు అనేక ఉద్యోగులతో సంబంధంలేదు. చాల ఉద్యోగాలు పునరావాస సంస్థ ప్రధాన అధికారి చేతిలో వున్నాయి.

పునరావాస సంస్థ కార్యకలాపాల విచారణకు పార్లమెంటరీ సంఘం నియమించాలన్న డిమాండును శ్రీ గుహా ప్రస్తావించగానే అరగంట పూర్తి అయింది. అంతటి సభ వాయిదాపడింది.

(వి. వి.)

సంజీవరెడ్డి త్రివేదీ చర్చలు

మద్రాసు, సెప్టెంబరు 2

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర వ్యవహారాల ప్రత్యేకోద్యోగి శ్రీ త్రివేదీని నేడు రాజభవనంలో కలుసుకుని రెండు గంటలసేపు సంప్రదించారు.

ఆంధ్ర మంత్రివర్గ నిర్మాణ భవిష్యత్తును గూర్చి అడగగా "వేచి ఉండండి" అని రెడ్డిగారన్నారు. అంతా కొద్దిరోజులలో సత్యంగా జరిగిపోగలదన్నారు.

ప్రకాశంగారిని రేపుగాని ఆతరువాతగాని కలుసుకుని సంప్రదించగలమని సంజీవరెడ్డిగారు తెలియజేశారు. మంత్రివర్గ నిర్మాణానికి యిక రాయబారాలు జరగవలవన్నారు.

సంజీవరెడ్డిగారు త్రివేదీతో ఏమి సంప్రదించింది బయటికి తెలియకపోయినప్పటికీ మంత్రివర్గ నిర్మాణ వ్యవహారాలుకూడ ప్రస్తావించినట్లు భావించబడుతున్నది.

(వి. వి)

రష్లైస్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

వాకమేయూ కలసి ఒకప్రకటన చేశాం. కమ్యూనిస్టు దురాక్రమణద్వారా నిస్సంకోచంగా యుద్ధవిరమణ సంధి ఉల్లంఘింపబడినట్లయితే ఈ పరిణామాలు రాజ్యాలవారు తిరిగి ఏకమై ప్రతిఘటనకు తలపడతారు అని ఆ ప్రకటనలో స్పష్టం చేశాం.

"యుద్ధ విరమణ సంధి ఉల్లంఘనవల్ల వచ్చే ఫలితాలు చాలా తీవ్రంగా వుంటాయని బహుశా అప్పుడు వైరాలు కొరియా సరిహద్దులవరకే పరిమితమై ఉండక పోవచ్చునని కూడా ఆ ప్రకటనలో వివరించాం.

"1950 నుంచీ దురాక్రమణ దాడులకు యూలూనది ఆవలివుండే పరిధరాలు సామానులు అందుతూ వుండేవి.

ఇప్పుడు కమ్యూనిస్టులు తిరిగి యుద్ధానికి తలపడితే అప్పుడు వారికి "రక్షణ దుర్గం" పనిచేయదని తెలుసుకొనవలసి వుంటుంది.

"కొరియా యుద్ధ విరమణ సంధి మరతులలో శత్రు ఖైదీలకు రాజకీయ శరణాగతి పొందేహక్కు ఒకటి ఇవ్వబడింది. ఈమరతు మనకెంతో ప్రధానమైనది.

"ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం యూరపులో సోవియటుకోరినవారందరినీ బలవంతంగా అప్పగించవలసి వచ్చింది. కొంతమంది సోవియటు బారినపడేకన్న ఆత్మహత్య మేలను కొన్నారు.

"కొరియా యుద్ధ విరమణ విషయంలో అందరికీ అంగీకారమైన అంతర్జాతీయ న్యాయ సూత్రాలను అవలంబించాలని కమ్యూనిస్టులు కోరారు. కాని మనముందుకు ఒప్పుకొనలేదు.

ఈసారి స్వాతంత్ర్యం కావాలని కోరుకొనే ఎర్రసైనికుడెవరినీ తిరిగి అప్పగించము. దీనితో ఒక ఉత్తమ సంప్రదాయం ఏర్పడింది. ఇకముందు నుంచి ఎర్రసేనలను ఎక్కువ నమ్మడానికి వీలులేకుండా పోతుంది. ఈ విధంగాకూడా శాంతి అవకాశాలు పెరిగాయి. మన జాతి భద్రత మరింతదృఢపడింది.

అంధ్ర ప్రభుత్వ శాఖల నిర్మాణం

త్రివేదీతో సలహాసంఘ సభ్యుల చర్చ

మద్రాసు, సెప్టెంబరు 2

"కర్నూలులో ఇంకా జరగవలసిన ఏర్పాట్లనుగూర్చి కుర్చీల, బల్లల విభజనను గూర్చి చర్చించాము. కొన్ని శాఖల నిర్మాణాన్ని కూడా చర్చించాము" అని ఆంధ్ర వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డిగారు ఇవాళ సాయంకాలం పత్రికా విలేఖరులతో చెప్పారు. త్రివేదీ అధికార, అనధికార విభజన సంఘ బాధ్యుల సమావేశం మధ్యాహ్నం 3-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు జరిగింది. సంజీవరెడ్డి, లచ్చన్న, విశ్వనాథం గార్లు ముగ్గురు పాల్గొన్నారు.

వివిధశాఖల కార్యదర్శుల నియామకం, సబార్డినేటు సర్వీసుల విభజన కూడ చర్చించ బడిందని తెలుస్తున్నది.

(వి. వి.)

కాశ్మీరులో అమెరికా జోక్యం లేదట

పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి కథనం

కరాచీ, సెప్టెంబరు 2

కాశ్మీర్‌లో అమెరికా జోక్యం కల్పించుకొన్నదన్న వార్తలను ఖండిస్తూ పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి హూరేస్ హిల్స్‌రిక్ నేడొక ప్రకటన చేశాడు.

అతడొక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇలా అన్నాడు.

"కాశ్మీర్ వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకొన్నదని భారతదేశంలో ప్రచారం జరుగుతోంది. కాని భారత ప్రభుత్వం ఈ విషయాన్ని రజుపుచేదాఖలా ఒక్కటే చూపలేదు.

"అసలు కాశ్మీర్‌లో జరుగుతున్న వాస్తవాలను కప్పిపుచ్చడానికి ఈఆరోపణలు చేయబడుతున్నాయి.

"కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని అమెరికా అభిలషిస్తుంది. అంతేకాని అక్కడ యుద్ధ స్థావరాలను సంపాదించడానికి అమెరికా పాటుపడ్డంలేదు."

ఇరాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం

వాషింగ్టన్, సెప్టెంబరు 3

ఇరానుకు యీ సంవత్సరానికిగాను 2 కోట్ల 34 లక్షల డాలర్లను అమెరికా చతుర్నూత్ర ప్రణాళిక కింద అప్పు మంజూరు చేసింది.

ఫ్యాక్టరీలలో రాత్రిళ్లు పిల్లలచేత పని

నిషేధించడానికి బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

రాత్రులపూట ఫ్యాక్టరీలలో స్త్రీల చేత పిల్లలచేత పనిచేయించడాన్ని నిషేధించడానికి ఫ్యాక్టరీల చట్ట సవరణ బిల్లును నేడు స్టేట్స్‌కౌన్సిల్‌లో కార్మిక శాఖ ఉపమంత్రి ఆబిదాలీ ప్రవేశపెట్టారు. అంతర్జాతీయ కార్మికసభ కన్వెన్షన్‌ను అమలు పరచడమే ఈబిల్లు ఉద్దేశ్యమట.

సంవత్సరానికి జీతంతో సెలవులు, మున్నగు అంశాల సవరణకు కూడా బిల్లులో అవకాశం కల్పించబడింది. ప్రస్తుతం జీతంతో సెలవులు ఇచ్చే విషయంలో యజమానులకు కార్మికులకు భేదాభిప్రాయాలు వస్తున్నవని, వాటిని తొలగించటం అవసరమని బిల్లు లక్ష్యాలలో పేర్కొనబడింది.

బీహార్‌లో వరదల వల్ల 21 కోట్ల నష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

ఇటీవల బీహార్‌లో వచ్చిన వరదల వల్ల 21 కోట్ల రూపాయలకు పైగా నష్టమైనట్లు బీహార్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ నేడు ప్రజాసభలో చెప్పారు.

పూర్తివివరాలు తెలిసినపుడు నష్టం ఇంతకు మించవచ్చునని కూడా బీహార్ ప్రభుత్వం తెలిపింది.

వరదబాధితుల సహాయ కార్యక్రమాలకయ్యే ఖర్చులో సగం గ్రాంటుగా ఇవ్వాలని బీహార్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని, కేంద్రం చేయగల సహాయం ఆలోచనలోవుందని డాక్టర్ దేశముఖ్ అన్నారు.

మలయా నైరుతికోస్తాలో అత్యవసర పరిస్థితి రద్దు

మలాక్కా, సెప్టెంబరు 3

మలయా నైరుతి కోస్తాలో ఇప్పటికి ఆరేళ్ళనుంచీ అమల్లోవున్న అత్యవసర పరిస్థితిని బ్రిటిషు ప్రభుత్వం నేడు రద్దు పరిచింది. మలాకా ప్రజలు బ్రిటిషువారు గీసిన గీత దాటనందువారికి స్వాతంత్ర్యం ప్రసాదించబడింది

సభలు-సమావేశాలు

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం తేదీల మార్పు

ఈనెల 6, 7, 8 తేదీలలో జరుగుతుందని ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆ తేదీలలో కాక 12, 13, 14 తేదీలలో గుంటూరులో జరుగుతుంది.

వాతావరణం

వచ్చే 48 గంటల్లో అధిక వర్షాల సూచన

మద్రాసు, సెప్టెంబ